సంపుటి 13 సంచిక 3 మే - జూన్ 2025

# పల్లెసృజన

www.pallesrujana.org

## గ్రామీణ సృజనా శక్తికి వెలుగుదారుల వేదిక

honeybee.org
Vol-13 Issue-3
వెల : రూ. 20/-












# నిర్యాణము



## కీ.శే. శ్రీలూథర్ పాల్ గారు

'పల్లెసృజన' కుటుంబ సభ్యుడు, ఇన్నోవేటర్
(చేతితో లాగే వ్యవసాయ గొర్రు, గుంటక పనిముట్లు)
03-6-2025న 'పరమ పదించారు'
అని తెలియజేయుటకు చింతిస్తున్నాము.
30 సంవత్సరాల క్రితం తయారు చేసిన
వీరి వ్యవసాయ పనిముట్ల ద్వారా నేటికీ రైతుల హృదయాల్లో
చిరంజీవిగా నిలిచిన ఈ ఇన్నోవేటర్
గారి ఆత్మకు శాంతి చేకూరాలని, భగవంతుడ్ని ప్రార్థిస్తూ......
వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ...

కుమారుడు :
**ఆనంద్,**
తాడికొండ, గుంటూరు జిల్లా.
ఫోన్: 9866537447

అశ్రుతప్త హృదయాలతో అంజలి ఘటిస్తూ....
**పల్లెసృజన కుటుంబం**

సంపుటి-13 సంచిక - 3 మే - జూన్ 2025

# పల్లెసృజన

పల్లెసృజన, 102, వాయుపురి,
సైనిక్‌పురి పోస్ట్, సికింద్రాబాద్– 500 094.
ఫోన్ : 040–49253096, 98660 01678
E-mail : president@pallesrujana.org,
Visit :www.pallesrujana.org

**సంపాదకవర్గం**

ప్రధాన సంపాదకులు :
**బ్రిగేడియర్ (రిటైర్డ్) పోగుల గణేశం**

సంపాదకులు :
**జమ్మలమడక శశిమోహన్**

ఉప సంపాదకులు :
**పల్లె వీర రాఘవ రెడ్డి**

సలహాదారులు :
**ప్రొ. అనిల్ గుప్త**
**జాగర్లమూడి దుర్గాప్రసాద్**
**జమ్మలమడక శ్రీకర్**
**డా. కల్పనా శాస్త్రి**

డిజైనింగ్ & ప్రింటింగ్ :
**నరేంద్ర గ్రాఫిక్స్**, హైదరాబాద్.
ఫోన్ : 81257 99904,
E-mail : narendragrafixhyd@gmail.com

## ఈ సంచికలో.....

* ఒక సామాన్యుడి అసామాన్య భాష్యం 'తౌటి భూమయ్య చారి' "వామనుని మూడడుగుల సిద్ధాంతం" - 4
* 'పునాది స్థాయి ఇన్నోవేషన్ల'తో గ్రామీణ యువతకు స్వయం ఉపాధి - 9
* '49వ జాతీయ శోధయాత్ర - తూర్పు ఉత్తర ప్రదేశ్ నుంచి అసాధారణ సందేశం - 3వ భాగం - 12
* జాతీయ అవార్డు పొందిన గ్రాస్‌రూట్స్ ఇన్నోవేషన్లు - 14
* యువత అవగాహనకై పకృతిలో లభించే చెట్ల పేర్లు సంస్కృతం మరియు తెలుగు భాషల్లో - 18
* వ్యవసాయ ఉత్పత్తులకు 'విలువను జోడించడం' అలవాటు చేసుకుంటున్న రైతులు - అవసరమైన యంత్రాలను రూపొందిస్తున్న ఇన్నోవేటర్లు - 20
* స్కూలు పిల్లలను ప్రభావితం చేసిన 'మల్లేశం' సినిమా - 22
* అడవి బిడ్డకు అసాధారణ అధికారం - ఆం.ప్ర. ప్రభుత్వ సలహాదారుగా కొమెర అంకారావు (జాజి) - 23
* పల్లె జ్ఞానం - 24
* ఎన్ఐఎఫ్ వారి 'ఫెస్టివల్ ఆఫ్ ఇన్నోవేషన్ & ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (ఫైన్-2023) పురస్కారాలు - 27
* ఆయుర్వేద జ్ఞాన మథనం - 30
* స్పందన - 32

కవర్ లోపలి పేజీల్లో ...
ఇన్నోవేటర్ లూథర్ పాల్ సంస్మరణ, అమ్మకానికి సిద్ధంగా వున్న ఇన్నోవేషన్లు
మధ్య పేజీలో :
మే–జూన్ 2025 లో జరిగిన 'పల్లెసృజన' విశేషాలు

Printed, Published and Owned by **P. Ganesham** and Printed at **M/s Narendra Grafix,** 1-5-1055/2/14, Saibaba Nagar, Old Alwal, Secunderabad, Medchal- Malkajgiri Dist. - 500010.Telangana State and Published at 102, Vayupuri, Sainikpuri Post, Malkajgiri Mandal, Medchal- Malkajgiri Dist. –500094. Telangana State, Editor : **J. Sesimohan.**

**HoneyBee Regional Collaborators & Publications**

**Honey Bee (English)**
AES Boys Hostel Campus, Near Gujarat University Library & SBI Bank,
Navrangapura, Ahmedabad - 380 009 Gujarat, India.
Phone: 91-79-27912792, Fax: 91-79-27913293 Email: honeybee@sristi.org

**Karshakan Samsarikkatte (Malayalam)**
Fr Hubby Mathew
Peermade Development Society,
Peermade, Idukki - 685531,
Kerala hmathew@gmail.com

**Nam Vali Velanmai (Tamil)**
Mr P Vivekanandan
45, T P M Nagar,Virattipathu,
Madurai - 625010 Tamil Nadu
vivekseva@gmail.com

**Palle Srujana (Telugu)**
Brig Pogula Ganesham VSM (Retd)
102, Vayupuri, Sainikpuri Post
Secunderabad-500 094 Telangana.
president@pallesrujana.org, www.pallesrujana.org

**Loksarvani (Gujarati)**
SRISTI, P O Box No.15050
Ambawadi Ahmedabad - 380015 Gujarat
loksarvani@sristi.org

**Sujh-Bujh Aas Paas ki (Hindi)**
SRISTI, P O Box No.15050
Ambawadi Ahmedabad - 380015 Gujarat
loksarvani@sristi.org

# ప్రకృతిని మరచిపోతున్నామా !?

ప్రకృతి మనకు తల్లిలాంటిది. అడగకున్నా ఎన్నో ఇస్తోంది. ఖర్చు లేకుండా ఎన్నో కూరలు, కాయలు, పండ్లు, పశువుల ఆహారం, పక్షులకు తిండి, అందరికీ నీరు.... ఇలా సకల ప్రాణులకు జీవనాన్ని సాగించటానికి కావలసిన అత్యవసరాలను మన చుట్టూ లభించేట్టుగా నిరంతరం ప్రకృతి చేస్తూనే ఉంది. ప్రథమంగా మానవులు అలా ప్రకృతిలో లభించిందే తినేవారు. క్రమక్రమంగా మానవుని జీవితంలో మార్పులు రావడం, అవసరాలు పెరగడం, స్థిర నివాసంతో చుట్టు పక్కల ఉన్న వనరులను మాత్రమే ఉపయోగించడం, వ్యవసాయంతో తక్కువ సమయంలో అధిక ఉత్పత్తిని ఆశించి, సాంకేతికత సాయంతో అధిక, రకరకాల పంటలను పండించడం.... ఇలా రకరకాల మార్పులు వచ్చాయి. ఏదేమైనా నీరు, భూమి, చెట్లు, పశువులు, పక్షులు, పురుగుల సహాయంతో ఆధునిక సాంకేతిక పద్ధతులలో వ్యవసాయం చేయడం మనిషికి అలవాటయ్యింది. మొదట్లో వ్యవసాయం ఆహారం కొరకు చేసేవారు. క్రమక్రమంగా ద్రవ్య వ్యవస్థ ప్రభావం వల్ల ధనార్జన వైపు వ్యవసాయం మొగ్గు చూపడం ప్రారంభమైంది. దీంతో సాంకేతికత, అధిక ఉత్పత్తి, తక్కువ సమయంలో ఎక్కువ పంటలు, కృత్రిమ వంగడాలు, రసాయన ఎరువులు, కీటక నాశన రసాయన మందులు ఎక్కువయ్యాయి. ప్రకృతిపై ఎరువులకు, మందులకు, ఆహారానికి ఆధార పడటం క్రమంగా తగ్గింది. ప్రకృతిపై అవగాహన ఉన్న పెద్ద తరాలు కాలక్రమేణా తగ్గడం వల్ల వారి ప్రకృతి జ్ఞానం తరవాతి తరాలకు సౌలభ్యం కాలేదు. దాంతో ప్రస్తుత వ్యవసాయం పూర్తిగా మానవ కేంద్రిత, సాంకేతికత రసాయనపూర్తిగా మారింది. ప్రకృతిలో పని చేస్తున్న పొలాన్ని 'ఒక కర్మాగారం' (ఫ్యాక్టరీ)గా చూస్తున్నారే కాని, ప్రకృతిపరంగా భగవంతుడు మనకు ఉచితంగా ఇచ్చినా - ఇస్తూనే వున్న ఆశీర్వాదంగా భావించడం రైతులు మరచిపోయారు. ఇది "అసహజం". ఇది మానవ నష్టానికి దారి తీస్తుందే తప్ప తోడు అవుతుంది అనుకోవడం సమంజసం కాదు.

ప్రధానంగా ప్రకృతి మనకు అడగకుండా, ఆగకుండా ఇచ్చేవి రెండు వరాలు. ఒకటి "పండించని ఆహారం", రెండవది "పునరుత్పత్తి". వీటిని కొంచెం నిశితంగా పరిశీలిద్దాం. నాడు వ్యవసాయ పనులకు వెళ్ళిన మహిళలు సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చేటప్పుడు త్రోవలో ఉన్న ఆకు కూరలను త్రెంచుకుని చీర చెంగులో కట్టుకుని తెచ్చుకునేవారు. మన గ్రామాల్లో దారికి రెండు వైపులా, బీడు భూముల్లో, కంచెల్లో, అడవుల్లో ఎన్నో రకాల ఆకు కూరలు, కాయలు, పూలు, పండ్లు ఉండేవి. వాటి గురించి అవగాహన మన పెద్దలకు, వారి మాట విన్న తరువాత తరానికి ఉండేది. ఉచితంగా వచ్చిన ఈ ఆహారాన్ని ఆనందంగా ప్రజలు ఉపయోగించేవారు. చింతకాయలు, చింత చిగురు, తోటకూర, బచ్చల కూర, అడవి కాకరకాయలు, సీతాఫలాల, ఉసిరి, నేరేడు, ఇరికి (బంకీర్కపండ్లు), కలిపండ్లు, చిటిమిటి పండ్లు.... ఇలా ఇంకా ఇంకా ఎన్నో కాయలు, పండ్లు మన ఆహారంలో భాగంగా ఉండేవి. ఇలా ప్రకృతి సంవత్సరం పొడవునా మన చుట్టూ ఆహారాన్ని పెంచేది, లభింపజేసేది. కాలాల ప్రకారం వేరు వేరు, రకరకాల ఆహారాన్ని ఉచితంగా మనకు దగ్గరగా, స్వచ్ఛందంగా, సునాయాసంగా లభించేట్లుగా చేయడం ప్రకృతి ప్రత్యేకత. "పండించని ఆహారం"లో భాగంగా సహజ ఆహార గొలుసు (ఫుడ్ చైన్) ప్రకృతి సృష్టిలో ఒక ప్రధాన భాగం. అందుకే మనుషులు తప్ప మిగతా జీవులు ఆహారాన్ని పండించవు. ప్రకృతిలో లభించే "పండించని ఆహారాన్ని" తిని జీవిస్తాయి. మనుషులుగా మనం ఈ వరాన్ని మరచిపోతున్నాం. మిగతా ప్రాణులకు కూడా లేకుండా చేస్తున్నాం.



రెండవ వరం "పునరుత్పత్తి". ఇది కూడా ప్రకృతి డిజైన్‌లో ప్రధాన భాగం- ఉచితం కూడా. చింత చెట్లకు పెట్టుబడి లేదు కాని, దాని పూత, చిగురు, కాయలు, పండు, కట్టె అన్నీ వంద

సంవత్సరాలకు పైగా మనకు ఇస్తూనే ఉంటుంది. మామిడి - ప్రతి సంవత్సరం కాస్తూనే ఉంటుంది. పశువులు దూడలను, చేపలు చేప పిల్లలను, గొఱ్ఱెలు, మేకలు వాటి పిల్లలను, కోళ్ళు గుడ్లను ఇస్తూనే ఉంటాయి. ఇవన్నీ ప్రకృతిలోని ఆహారాన్ని (ముఖ్యంగా "పండించని ఆహారం") తిని పునరుత్పత్తి చేస్తాయి. ఇవన్నీ మనకు పెట్టుబడి లేని పంటలు. ఆరోగ్యమైన ఆహారం. వీటితో రైతులకు, గ్రామస్తులకు వాణిజ్య పరంగా ఆదాయం కూడా వస్తుంది.

ప్రస్తుత పరిస్థితి పైన పేర్కొన్న పరిస్థితికి చాలా భిన్నంగా ఉంది. అడవులు మాయమవుతున్నాయి. ప్రకృతిపరమైన జ్ఞానం ప్రజల్లో లేకుండా పోయింది. పెద్దల దగ్గర నేర్చుకుందామన్న ఆతురత, విజ్ఞత సమాజంలో కనిపించడం లేదు. "పెద్దవారు (వృద్ధులు) చనిపోతే ఒక గ్రంథాలయం కాలిపోయినంత నష్టం" అన్న నానుడి ప్రస్తుత సమాజానికి అర్థం కావడం లేదు. వ్యవసాయ జీవ వైవిధ్యం చాలా వేగంతో మాయమవుతోంది. దాంతో పైన చెప్పిన "పండించని ఆహారం", "పునరుత్పత్తి" రెండూ తగ్గుతూ వస్తున్నాయి. భారతదేశ భూభాగం ప్రపపంచ భూ భాగంలో 2% ఉంటే, ప్రపంచ వైవిధ్యం 8% కలిగి కలిగి ఉన్నది. ప్రపంచంలో మన దేశం 'మహా జీవవైవిధ్యం'లో 17వ స్థానంలో ఉంది. అతి ప్రధానమైన 36 జీవ వైవిధ్య ప్రధాన ప్రాంతాల్లో 4 మనదేశంలోనే ఉన్నాయి. ఆహార పంటల వైవిధ్య కేంద్రాలు ప్రపంచంలో 8 ఉంటే, అందులో భారత దేశం కూడా ఉంది. ఇలాంటి భాగ్యశాలి భారతం నిజంగా ప్రకృతి వరాలను వాడుకుంటుందా?! సహజంగా ప్రకృతి మనకు ఉచితంగా ఇచ్చే ఆహార విలువ ప్రతి సంవత్సరం 130 ట్రిలియన్ రూపాయలట! మెజారిటీ గ్రామ ప్రజలు ఈ ప్రకృతి ఉత్పత్తిపై జీవన విధానాన్ని సాగిస్తున్నారు. ఇది కాపాడకపోతే వీరందరూ ఏమవుతారు? ప్రకృతి సంపద క్షీణించటం వలన ప్రజల జీవనాధారం లేకుండా పోవటమే కాక, మన దేశ జిడిపి పై అనుకూల ప్రభావం చూపెట్టదు.

భారత ఆహార వ్యవస్థ ప్రధానంగా గోధుమ, వరి, మొక్కజొన్నలపై కేంద్రీకృతమైంది. చెట్ల ఆధారిత ఆహార వ్యవస్థ 50 శాతంకంటే ఎక్కువుంటే, పౌష్టికాహార లోటు ప్రజల్లో రాదట! అలా కాకుంటే పౌష్టికాహార లోటు ప్రజల్లో కన్పిస్తుంది. దీనికి పరిష్కారంగా కృత్రిమ పౌష్టికాలను ప్రజలు కొని, తిని ఆయాస పడుతున్నారు. సహజ ఆహారంలో శరీరానికి దృఢత్వం, వాతావరణ సంకటాలను ఎదుర్కొనే శక్తి ఉంటుంది. వాటి అభావం వల్ల సమాజానికి వాతావరణ మార్పులతో జీవించడం అసాధ్యమవుతుంది. ప్రకృతిని నిర్లక్ష్యం చేస్తే, ప్రజలు ఆరోగ్యంగా ఎలా ఉంటారు? ఆరోగ్యమే మహాభాగ్యమని నమ్ముతూ, ఉచితంగా వచ్చే ప్రకృతి వరాలపై శ్రద్ధ చూపక పోవడం మనందరి మూర్ఖత్వమే కాదా!?

స్థానికంగా పండే పళ్ళు, కూరగాయలు, అడవిలో దొరికే ఆహారం ఇవన్నీ మన దేశ ఆహార వ్యవస్థలో భాగమై ఉండాలి. స్థానికత ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో పెద్ద పాత్ర పోషిస్తుంది. సహజ ఆహారం, పౌష్టిక ఆహారం, స్థానిక ఆహారం - మన సమాజ ఆరోగ్యాన్ని నిర్ధారిస్తాయి. ధనం సంపాదించి పౌష్టికాలను కొనుక్కోవడం కంటే, ప్రకృతిలో అద్భుత, రుచికరమైన పౌష్టికాహారాలను గుర్తించి, నిరతంతరం లభిస్తున్న వీటిని మన దైనిక, స్థానిక, జాతీయ ఆహార వ్యవస్థగా నిర్ధారించి సమాజం ముందుకు సాగాలి. అభివృద్ధి అంటే ఇదేనేమో! ఆరోగ్యం ఉంటే ఆనందం. మన జీవితాశయం ఆనందంగా బ్రతకడమే కదా!

ఈమధ్య రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయంలో 'వ్యవసాయంలో ఆధునికత' అనే అంశంపై ఉత్కృష్ట స్థాయి చర్చలు జరిగాయి. అందులో "మానవరహిత వ్యవసాయం" ప్రభుత్వ ధ్యేయం అని నిర్ణయించారు. భయమేసింది. ప్రకృతిని అసలే వాడకుండా, దానిపై ఆధార పడకుండా, మానవుల మనుగడ సాధ్యమా?! దయచేసి ఆలోచించండి. చర్చించండి. పల్లెసృజనతో మీ భావాలను పంచుకోండి.

భవదీయ

బ్రిగేడియర్ పోగుల గణేశం (రిటైర్డ్)

**"పల్లెసృజన విశ్వాసం"**

❖ రైతులు గ్రాహకులు కాదు సమకూర్చేవారు (ప్రొవైడర్స్) ❖ ఊళ్ళు అంతులేని బావులు కాదు - అవి ఆధారాలు (సోర్స్)

# ఒక సామాన్యుడి అసామాన్య భాష్యం
## 'తౌటి భూమయ్య చారి'
# వామనుని 'మూడడుగుల సిద్ధాంతం'



**నిజామాబాద్ జిల్లాకు చెందిన మన ఇన్నోవేటర్ "తౌటి భూమయ్య చారి" గురించి 'పల్లెసృజన' పాఠకులకు గుర్తుండే ఉంటుంది. "వినూత్న గాలిమర" రూపొందించినందుకు గాను 2012లో నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ గుర్తించి ఇతడిని రాష్ట్రపతి పురస్కారం తో గౌరవించింది. ఆ తర్వాత గాలి పీల్చేటపుడు దుమ్ము-ధూళి పీల్చుకో కుండా, ముక్కుకు ఎయిర్ ఫిల్టర్ కూడా రూపొందించాడు. ఇన్నోవేటర్ ఆలోచనలు నిరంతరం సాగుతునే ఉంటాయి అనటానికి మరో ఉదాహ రణ మన భూమయ్య చారి. ఇతను 15 సంవత్సరాలుగా ఎన్నో పరిశీలన లు చేసి కనిపెట్టిన విషయం 'వామనుని మూడడుగుల సిద్ధాంతం' గురించి తెలుసుకుందాం.**

క్రీస్తు పూర్వం భారతదేశంలో సంభవించిన సైన్స్ అభివృద్ధి యొక్క ఫలితాలు అన్ని కూడా ఒక దగ్గర నిక్షిప్తం చేయగా "వేదాలు" ఏర్పడ్డాయి. భారతదేశం లో వైజ్ఞానికులకు కొదవ లేదు కాని...

1. క్రీస్తు పూర్వపు కాలంలో జీవించిన శాస్త్రజ్ఞుల పేర్లు అందుబాటులో లేవు. ఏమైనాయి?
2. శాస్త్రజ్ఞులు లేకుడా వేదాలు ఎలా ఉన్నాయి?
3. క్రీస్తు పూర్వపు శాస్త్రజ్ఞుల పేర్లు మరియు వారి చరిత్రలు కాల గర్భంలో కలిసి పోయాయా? లేక కాలగర్భంలో కలుప బడ్డాయా?
4. క్రీస్తు పూర్వపు శాస్త్రజ్ఞులంతా విదేశీయులేనా? భారతీయులు ఎటు పోయారు?

"వామన మూర్తి" క్రీస్తు పూర్వపు ఒక ఖగోళ శాస్త్రజ్ఞుడు అని ప్రపంచం ముందు ఋజువు చేయడానికి నేను పూనుకున్నాను. దీనికి సంబంధించిన "పరిశోధన పత్రం" వ్రాశాను. దాని గురించి ఇక్కడ మీకు వివరిస్తున్నాను.

వామన మూర్తి క్రీస్తు పూర్వపు ఖగోళ శాస్త్రజ్ఞుడు. భూమి గోళాకారంగా ఉన్నదని, మహాబలి చక్రవర్తి ఎదుట మూడడుగులతో భూగోళాన్ని చుట్టి వచ్చాడు. పూర్వకాలంలోని భారతీయుల సైన్స్ జర్నల్స్ అన్ని ఒక దగ్గర సంయుక్త పరచగా ఏర్పడిన విజ్ఞాన భాండా గారములే వేదాలు అని నా భావన.

శ్రీరాముడు అయోధ్య సామ్రాజ్యానికి రాజు. శ్రీరాముని యొక్క గురువు వశిష్ఠ మహర్శి. శ్రీకృష్ణుడు మానవ రూపమున




భూమయ్య చారి గీసిన చిత్రం



సాధించిన విషయాలు వేదాలలో కనిపిస్తాయి. కాని, వాటిని కనుగొన్న శాస్త్రజ్ఞుల పేర్లు మాత్రం కనిపించవు. భారతదేశంలోని విజ్ఞాన శాస్త్రము వేదాలలో కనిపిస్తుంది. కానీ ఆ విజ్ఞానాన్ని అందించిన విజ్ఞానవేత్తల పేర్లు కనబడక పోవడం భారతీయులకు బాధ కలిగించే విషయము. ఎందుకంటే ఇప్పుడు ఇక్కడ క్రీ.పూ. ప్రాచీన ఖగోళ శాస్త్రజ్ఞుల పేర్లను తీసుకుంటే అన్నీ కూడా విదేశీయుల పేర్లు మాత్రమే కనిపిస్తాయి. పైథోగోరస్, టోలేమి, యూక్లిడ్, అరిస్టాటిల్, ఏనర్తినిస్తోస్ ... మొదలైన వీళ్ళందరూ క్రీ.పూ. శాస్త్రవేత్తలు. వీళ్ళందరూ కూడా విదేశీయులే. భారతదేశంలో కూడా క్రీ.పూ. శాస్త్రజ్ఞులు ఉండేవారు కాని వారి పేర్లు, చరిత్రలు కాలగర్భంలో కలిసి పోయాయి.


ఇక్కడ మనము ఒకటి గమనించవలసింది ఏమిటంటే, విష్ణుమూర్తి యొక్క అంశతో జన్మించిన దశావతారాల్లో కొందరు మానవ రూపంలో జన్మించారు. మానవ రూపమున రాజ వంశంలో జన్మించిన అయోధ్య సామ్రాజ్యమునకు మహారాజు శ్రీరాముడు మరియు మానవ రూపంలో రాజవంశంలో జన్మించిన రాజు శ్రీకృష్ణుడు, అదే విధంగా వామనుడు మానవ రూపంలో మహర్షుల వంశంలో జన్మించిన శాస్త్రజ్ఞుడు. వామనుడు ఖగోళ శాస్త్రవేత్త అని ఈ క్రింది విషయాలను అవగతం చేసుకొని ప్రతిపాదిస్తున్నాను.

భాగవత పురాణములను తీసుకుంటే ఇందులో మహా భారతము, రామాయణము వున్నంత సంపూర్తిగా వామన అవతారము లేదు. మరియు ఇంకొన్ని పురాణాలు కూడా వివరంగా లేవు. ఇందుకు కారణము ఏమిటి? మొత్తం వేదములు ఇప్పుడు లభించడం లేదు. వేదాలలోని ముఖ్య భాగాలను ఎవరో తస్కరించారని పెద్దలు చెబితే వింటూ వచ్చాము. అదేవిధంగా పంచమ వేదం కూడా ఉండేదని కూడా జన్మించాడు. శ్రీకృష్ణుని యొక్క గురువు సాందీపుడు. ఇదే విధముగా వామనుడు ఒక ఖగోళ శాస్త్రవేత్తగా నేను సూచిస్తున్నాను. మరి వామనుని గురువు యొక్క వృత్తాంతము, వామన మూర్తి పూర్తి చరిత్రను మనము తెలుసుకోలేక పోతున్నాము. దీనికి కారణం వేదాలలోని ముఖ్య భాగాలను తస్కరించారు కానీ కొద్ది భాగం వామన చరిత్ర ఎలాగో మిగిలి పోయింది. అసంపూర్తిగా వున్న వామనావతారం చరిత్రను ధ్యాన దృష్టితో పరిశోధిస్తే నాకు అవగతమైన విషయాలను ప్రపంచం ముందు ఉంచుతున్నాను.

క్రీ.పూ. భారతదేశంలో వామనుడు ఒక గొప్ప ఖగోళ శాస్త్రవేత్తగా కీర్తింపబడి యున్నాడు. వామనుడు భూమి గోళాకారంగా వున్నదని భావించాడు. భూమి గోళాకారంగా వున్నదని నిరూపణ చేయడానికి, తన శరీరమును అనూహ్యంగా పెంచుకొని భూమి చుట్టూతా మూడు అడుగుల లోపునే, మహాబలి చక్రవర్తి ఎదుట ప్రదక్షిణము చేశాడు. వేదాలు క్రీస్తు పూర్వపు భారత దేశపు విజ్ఞాన, వైజ్ఞానిక సంపద. భారత దేశాన్ని బ్రిటీష్ వారు పరిపాలిస్తున్న కాలములో వేద శాస్త్రాలు తస్కరించబడ్డాయి. ఇందులో ఎటువంటి సందేహము లేదు. మరియు వేదశాస్త్ర విజ్ఞాన వ్యాప్తి కూడా సన్నగిల్లింది. భారత దేశము స్వాతంత్ర్యం పొందిన తరువాత మాత్రం దేశం అభివృద్ధి జరుగుతున్న దశలో, "వేదముల" పఠనము మరియు వేద జ్ఞానము వ్యాప్తి కూడా ఊపందుకున్నాయి. కాని సంస్కృత భాష వచ్చిన పండితులు మాత్రమే వేదాలలోని విజ్ఞానమును గ్రహించి, సంస్కృత భాష రానివారికి వేదశాస్త్రం బోధిస్తూ వచ్చారు. ఇది సంతోషించదగ్గ విషయం.

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అయిన ప్పటికీ మన సంస్కృత భాష తెలిసిన వేద పండితులు ఇంతవరకు కూడా క్రీ.పూ. ఖగోళ శాస్త్రవేత్తలను ప్రపంచం ముందుకు తేలేక పోయారు.

క్రీ.పూ. భారతదేశంలో ఖగోళ శాస్త్రంలో శాస్త్రజ్ఞులు శోధించి,



వామనుడు బలిచక్రవర్తి నుండి మూడు అడుగుల నేలను మాత్రమే దానంగా పొంది, ఒక అడుగుతో నేలను ఆక్రమించి, రెండవ అడుగుతో స్వర్గ లోకమును ఆక్రమించి, మూడవ అడుగుతో మూడవ లోకమును అక్రమించడానికి వీలుంటుంది కదా? మరి అలాంటప్పుడు మహాబలి చక్రవర్తి మూడవ లోకము మీద పాదమ వేయమని చెప్పాలి గాని, స్థలము లేనట్లుగా మూడవ అడుగు తన శిరస్సుపై మోపమని ఎందుకు కోరాడు? బలిచక్రవర్తి ముల్లోకాలను జయించాడు కనుక వామనుడు వేసే మూడడుగులకు గాను ముల్లోకాలు సరిపోతాయి. అటువంటప్పుడు మహాబలి చక్రవర్తి తలమీద వామన మూర్తి ఎందుకు తన పాదాన్ని మోపుతాడు? అని చరిత్రకారులకు నేను వేస్తున్న ప్రశ్న.

చెబితే వింటున్నాము. పంచమ వేదములో ఏమి ఉండివుండేదని ఆలోచించే వారిలో నేను ఒకడిని. పంచమ వేదంలో శాస్త్రీయ సిద్ధాంతాలు, వైజ్ఞానిక విజ్ఞానముతో, ఖగోళ పరిజ్ఞానంతో, వైద్య విజ్ఞానంతో వుండి వుండేవని భావిస్తున్నాను. భారతదేశం క్రీస్తు పూర్వం నుండి విజ్ఞానంతో విరాజిల్లుతున్నది. భారతీయులు అన్ని రంగాల్లో కూడా అగ్రగాములుగా ఉంటూ వచ్చారని వేదాలు చెబుతున్నాయి. పూర్వకాలంలో ఖగోళ శాస్త్రంలో భారతీయుల పాత్ర చాలా అమోఘమైనది. రాత్రి, పగలు ఏర్పడటానికి కారణం భూమి గోళాకారంగా వుందని మన వేదాలు చెబుతున్నాయి. భూమిపైన సూర్యుడు ఒకవైపున వెలుగు ప్రసాదిస్తున్న సమయంలో, పాతాళములో చీకటిగా వుంటుంది అని వేదము చెబుతున్నది. వేదాలలోని వైద్య శాస్త్రాన్ని తీసుకుంటే, సీతమ్మ జన్మ గురించి, సీతమ్మ అయోనిజగా జన్మించినది అంటే పెద్ద ఆపరేషన్ వలన జన్మించిందని ఎందుకు అనుకోకూడదు. శ్రీకృష్ణుడి జన్మ వృత్తాం తంలో పిండాన్ని ఒకరి గర్భం నుండి మరొకరి గర్భంలో ప్రవేశ పెట్టడం అనేది ఈ ఘటనలో సత్యం కాదా? కాళికాదేవి ఒక రాక్షసుడ్ని సంహరి స్తున్న సమయంలో ఆ రాక్షసుని యొక్క ఒక్క రక్తం చుక్క కూడా భూమి మీద పడకుండా సంహరించింది. కారణం సైన్స్ పరంగా ఆలోచిస్తే, అతి బలవంతుడు అయిన ఆ రాక్షసుని యొక్క రక్తం ఉపయోగించి, ప్రత్యర్థులు మళ్ళీ ఆ బలశాలి అయిన రాక్షసుడ్ని తిరిగి ల్యాబ్‌లో మళ్ళీ అతని రూపాన్ని క్లోనింగ్‌లో తయారు చేస్తారు కాబోలు. అలా చేయకుండా ఉండాలనే కాబోలు ఆ రాక్షసుడ్ని సంహరించే సమయంలో అతడి యొక్క ఒక్క రక్తం బొట్టు కూడా ప్రత్యర్థులకు దొరక్కుండా అనగా భూమిపైన పడకుండా హతమార్చింది అని అనుకోవడానికి వీలున్నదని తెలియజేస్తున్నాను.

శ్రీ మహావిష్ణువు అంశతో జన్మించిన దశావతారాల్లో మానవ రూపంలో జన్మించిన మహా పురుషులైన శ్రీరాముని యొక్క గురువు వశిష్ఠ మహర్షి. శ్రీకృష్ణుడు కూడా మానవ రూపంలో జన్మించిన అవతార పురుషుడు. శ్రీకృష్ణుని యొక్క గురువు సాందీపుడు. వామన మూర్తి మహాబలిచక్రవర్తిని సంహారము చెయ్యడానికి మానవ రూపమున జన్మించిన అవతార పురుషుడు. దశావతారాల్లో ఐదవ అవతారము. మరి వానమూర్తి యొక్క గురువు ఎవరు? అని ప్రశ్నిస్తున్నాను. అందుకే వామనమూర్తి యొక్క పూర్తి చరిత్రను ఎవరో తస్కరించి ఉంటారు అంటున్నాను. లేదా కాలగర్భంలో కలిసిపోయి ఉంటుంది. వామనుడు భూమి గోళాకారంగా ఉందని పరిశోధన చేసి కనుగొన్నాడు అని నా భావన. భూమి గోళాకారంగా ఉన్నదని ప్రపంచం ముందు నిరూపణ చేయడానికి మూడు అడుగుల సిద్ధాంతంతో మహాబలి చక్రవర్తి ఎదుట నిరూపణ చేశాడు అని భావిస్తున్నాను. బలిచక్రవర్తి నుండి పుచ్చుకున్న మూడు అడుగుల భూ దానాన్ని వామనుడు ఏవిధంగా సద్వినియోగ పరచుకుని, భూమండలం మొత్తాన్ని ఆక్రమించాడు అన్న విషయం వామనుడు క్రీ.పూ. ఖగోళ శాస్త్రజ్ఞుడు అని ప్రపంచానికి తెలియపరచడమే నా పరిశోధన పత్రం యొక్క సారాంశం.

వామనుడు మహాబలి చక్రవర్తిని మూడు అడుగుల భూమిని మాత్రమే దానముగా కోరుకుంటాడు కానీ, ముల్లోకములను కాదు. అదేవిధంగా మూడు అడుగుల నేల మాత్రమే గాని, మూడు జంగల నేల కాదు! అని చరిత్రకారులు గమనించ గలరని నాయొక్క ప్రార్థన. ఇక్కడ మనం గమనించ వలసిన విషయం పూర్వపు చిత్రలేఖనం మరియు శిల్పాలను పరిశీలిస్తే వామనుడు వేసిన మూడడుగుల యొక్క విశిష్ఠతను పండితులు, శిల్పకారులు, చిత్రకారులందరూ ఒకేవిధంగా అర్థం వచ్చేలా వర్ణించలేదు. రాజ్యాధికారమున్న రాజును సంహారం చేస్తే సదరు రాజు యొక్క రాజ్యాలన్నీ కూడా సంహారము చేసిన వారికి చెందుతాయి. అలాంటప్పుడు వామనుడు బలిచక్రవర్తి నుండి మూడు అడుగుల నేలను మాత్రమే దానంగా పొంది, ఒక అడుగుతో నేలను ఆక్రమించి, రెండవ అడుగుతో స్వర్గ లోకమును ఆక్రమించి, మూడవ అడుగుతో మూడవ లోకమును అక్రమించడానికి వీలుంటుంది కదా? మరి అలాంటప్పుడు మహాబలి చక్రవర్తి మూడవ లోకము మీద పాదమ వేయమని చెప్పాలి గాని, స్థలము లేనట్లుగా మూడవ అడుగు తన శిరస్సుపై మోపమని ఎందుకు కోరాడు? బలిచక్రవర్తి ముల్లోకాలను జయించాడు కనుక వామనుడు వేసే మూడడుగులకు గాను ముల్లోకాలు సరిపోతాయి. అటువంటప్పుడు మహాబలి చక్రవర్తి తలమీద వామన మూర్తి ఎందుకు తన పాదాన్ని మోపుతాడు? అని చరిత్రకారులకు నేను వేస్తున్న ప్రశ్న.

అందుకే నేను చేసిన పరిశోధనలో భారతదేశంలో వామనుడు క్రీస్తు పూర్వపు ఒక గొప్ప ఖగోళ శాస్త్రవేత్త అని నా అభిప్రాయము.

క్రీస్తు పూర్వము వామనుడు భూమి గోళాకారంగా ఉన్నదని ఊహించాడు. కానీ భూమి గోళాకారంగా ఉన్నదని ప్రపంచము ముందు నిరూపించడం ఎలా? ఇందుకొరకు విశ్వ ప్రయత్నం చేసి ఉంటాడు. భూమి గోళాకారంగా ఉన్నదని నిరూపించడం కోసం వామనుడు "మూడు అడుగుల సిద్ధాంతము"ను కనుగొన్నాడు అని తెలియజేస్తున్నాను. మనము మన భూమిమీద ఉండి ఎన్ని ప్రయోగాలు చేసినా కూడా భూమి గోళాకారంగా ఉన్నట్లు నిరూపించడం కోసం ఎన్నో



ఊహాగానాలు చేయాల్సి ఉంటుంది. భూమిమీదనే ఉండి ఎన్నో ప్రయోగాలుచేసి చూపించాల్సిన అవసరం ఉంటుంది. ఇందుకోసం వామనుడు తాను ఊహించిన విధంగా భూమి గోళాకారంగా ఉన్నదని నిరూపించడం కోసం తాను కనుగొన్న "మూడు అడుగుల సిద్ధాంతం"తో భూమి గోళాకారంగా ఉన్నదని బలిచక్రవర్తి ఎదుట మరియు ప్రపంచం ఎదుట వామనుడు నిరూపించాడని నేను కనుగొన్నాను.

భూమి గోళాకారంగా ఉందని వామనుడు ఎలా నిరూపణ చేశాడు? పూర్వకాలపు శాస్త్రజ్ఞులైనా, ఆధునిక కాలపు శాస్త్రజ్ఞులైనా వారి తెలివి సామాన్య మానవుల తెలివికంటే గొప్పగా ఉంటుంది. శాస్త్ర జ్ఞులు చెప్పే విషయాలు సామాన్య మానవులకు తొందరగా అర్థం కావు. కాబట్టి కొత్త సిద్ధాంతాలు సామాన్య మానవులకు అర్థం కావడానికి గాను చాలా ఉదాహరణలు చెప్పవలసి వుంటుంది. చెప్పే ఉదాహరణలు ఒక్కోసారి వింతగా, గమ్మత్తుగా వుంటాయి. క్రీ.పూ. సామాన్య మానవులకు తాము నివసిస్తున్న భూమి గోళాకారంగా వుందని నమ్మించడానికి గాను వామనుడు చాలా ఉదాహరణలు చెప్పివుంటాడు. వామనుడు తన "మూడు అడుగుల సిద్ధాంతం"తో భూమి గోళాకారంగా వున్నదని నిరూపించడం కోసం తన శరీరమును భారీగా 16,000 మైళ్ళ ఎత్తుకు పెంచుకున్నాడు. ఇలా తన శరీరమును భారీయెత్తున పెంచుకోవడం మానవునికి సాధ్యమా? ఇది ఎలా సాధ్యము అని ఈ సాధ్యా, అసాధ్యాల గురించి తర్క వాదము చెయ్యవలసిన పనిలేదు. ఇక్కడ ఒక సిద్ధాంతాన్ని మనము కేవలం అర్థం చేసుకోవడం కోసం మాత్రమే వామనుడు 16 వేల మైళ్ళ ఎత్తు వరకు తన దేహాన్ని పెంచుకుని, మొత్తం భూగోళం చుట్టూ మూడడుగుల లోపు నడకతో పూర్తి చేశాడు అని, ఈ విధంగా ఒక ఊహా శక్తితో, ఊహా రూపంలో దర్శనం చేసుకోవాలి (ఈ వ్యాసం మొదటి పేజీ లోని చిత్రం).

ఈ ఆధునిక కాలంలో ఆధునిక శాస్త్రజ్ఞుడు ఐన్‌స్టయిన్ గారు తాను కనుగొన్న "సాపేక్ష సిద్ధాంతం"ను ప్రపంచానికి తెలియజేయడానికి ఎన్నో ఊహాగానాలు చేశాడు. అందులో ఒకటి కాంతి వేగముతో ప్రయాణము చేసే రైలుబండి. ఈ రైలు బండిలో ప్రయాణం చేసే ప్రయాణీకుల జీవన పరిమాణము సాపేక్షంగా పెరుగుతుందని చెప్పాడు. ఇక్కడ మనం ఆలోచించ వలసిన విషయం సాపేక్ష సిద్ధాంతంను గురించి ప్రపంచానికి వివరించి చెప్పడానికి ఐన్‌స్టయిన్ గారు కాంతి వేగంతో ప్రయాణం చేసే రైలు బండిని, అదేవిధంగా కాంతి వేగంతో ముందుకు దూసుకు పోతున్న గజం కొలత బద్దలను ఉదాహరణలుగా వివరించాడు. ఒక వస్తువు ఒక సెకను కాలంలో రెండు, మూడు లక్షల కిలోమీటర్ల వేగము ఒక వస్తువు ప్రయాణించడము సాధ్యం అయ్యే విషయం కాదు అవి ఐన్‌స్టీన్ గారికీ అడ్డు తగల లేదు కదా! ఇదేవిధంగా క్రీస్తు పూర్వం వామనుడు 16,000 మైళ్ళ ఎత్తుకు తన దేహమును పెంచుకోవడము, మూడడుగులు నడచి భూగోళంను చుట్టి రావడాన్ని కూడా తప్పు పట్టనే కూడదు.

మహాబలి చక్రవర్తి మహా పరాక్రమశాలి, అతి బలవంతుడు, ముల్లోకాలను జయించిన చక్రవర్తి. తన గురువు శుక్రాచార్యుని అండతో ఇంద్రుడి యొక్క స్వర్గమును కూడా జయించి, ఇంద్రుడిని పదవీచ్యుతుడ్ని చేశాడు. మహాబలి చక్రవర్తితో యుద్ధం చేయడానికి రాజులు ఎవరూ కూడా నిలువలేక పోతున్నారు. చివరకు దానవులు కూడా తోక ముడుచుకుని వెనుదిరిగారు. మహాబలి చక్రవర్తి దాన ధర్మములు చేయడంలో గొప్పవాడు అని పేరు రావడంతో అతనిలో అహంకారం పెచ్చు పెరిగిపోయింది. రాక్షసులు బలిచక్రవర్తి అండతో ఋషులను అనేక విధాలుగా బాధలకు గురి చేస్తుండేవారు. ఈ బాధలు చూడలేక దేవేంద్రుని తల్లి అదితి తన భర్త అయిన కశ్యప బ్రహ్మను వేడుకొనగా, భార్యాభర్తలు పయోభక్షణ వ్రతం ఆచరించగా, కలువగా దైవాంశగా వామనుడు జన్మించాడు.

రాక్షసులు ఋషులను పెట్టే బాధల నుండి విముక్తులని చెయ్యడానికి గాను, తన అన్న ఇంద్రుడు పరిపాలించే దేవతల యొక్క స్వర్గాన్ని మహాబలి చక్రవర్తి చెరనుండి విడిపించడానికి గాను, వామనుడు తన వడుగు జరిగిన పిమ్మట బ్రాహ్మణ వేషధారిగా భిక్షాటనకు మహాబలిచక్రవర్తి అశ్వమేధ యాగం చేస్తున్న స్థలానికి వెళ్తాడు. అక్కడ తన భాషా ప్రావీణ్యంతో మేథో సంపత్తితో ఆ రాజ్యంలోని ప్రజలను ఒకరిని తనవైపు చేర్చుకుంటూ, తన ప్రతిభను రాజుగారి వరకు చేర్చి, బలిచక్రవర్తి మెప్పు పొందుతాడు. కత్తితో సాధించలేనిది యుక్తితో సాధించవచ్చు అనే విధానంలో వామనుడు మహాబలి చక్రవర్తి నుండి మూడు అడుగుల నేలను దానంగా పొందుతాడు. వామనుడి యొక్క యుక్తిని గ్రహించిన రాజగురువు అయిన శుక్రాచార్యుడు మూడు అడుగుల నేలను దానముగా ఇవ్వవద్దని వారించేందుకు విఫల యత్నం చేస్తాడు. ఇచ్చిన దానాన్ని వెనక్కు తీసుకొమ్మని గురువు శుక్రాచార్యుడు చాలా ప్రాధేయ పడతాడు. కాని, ఇచ్చిన దానమును వెనక్కు తీసుకోకుండా మహాబలిచక్రవర్తి తన పేరును చిరస్థాయిగా నిలుపుకున్నాడు.

ఈరోజు భూమి గుండ్రంగా ఉన్నది అనే విషయం చదువుకునే ప్రతి విద్యార్థి చెబుతాడు. కానీ ఇక్కడ విషయం అర్థం చేసుకోవలసింది ఏమిటంటే ఒక విషయం విని చెప్పడానికి మరియు అనుభూతి పొంది చెప్పడానికి చాలా తేడా వుంటుంది. విద్యార్థి పాఠం విని విషయం చెబుతాడు కానీ ఒక మంచి మాస్టరు విషయాన్ని అనుభూతి చెందిన తరువాత విద్యార్థులకు ఆ విషయాన్ని బోధిస్తాడు. ఇక్కడ నేను పరిశోధన చేస్తున్న విషయం వామనుడు బలిచక్రవర్తి నుండి దానముగా పొందిన మూడు అడుగుల నేలతో మొత్తం భూమిని ఎలా వశం చేసుకున్నాడు





అనే విషయం మీద రీసర్చ్ చెయ్యడం. వామనుడు బలిచక్రవర్తి నుండి మూడు అడుగుల భూమిని దానంగా పొంది తరువాత తన ఆకారమును పెంచు కుంటూ పోతున్నాడు. ఈ విధంగా తన రూపాన్ని ఊహా జనితంగా 16,000 మైళ్ళ యెత్తునకు పెంచుకున్న తరువాత వామనుడు తన మొదటి అడుగును భూగోళం యొక్క చుట్టు కొలతలో 35% దూరానికి వేశాడు. మరియు అక్కడి నుండి రెండవ అడుగు కూడా భూగోళం చుట్టు కొలతలో మరో 35% దూరానికి వేశాడు. ఇక్కడి నుండి మరో అడుగు వేసి మొత్తం భూగోళం ను చుట్టి వేసి ప్రయాణం ప్రారంభించిన స్థలానికి చేరుకోవ డానికి అనగా మూడవ అడుగుని కూడా భూగోళం చుట్టు కొలతలో 35% దూరం వేయడానికి అక్కడ భూమి లేదు. ఇంకా 5% భూమి తక్కువ పడ్డది ఇక భూమి మహాబలి చక్రవర్తి వద్ద లేదు. ఈ భూమి అంతా నాదే అనే అహంభావంతో వున్న మహా బలిచక్రవర్తి వామనుడికి ఇచ్చిన మాటకు కట్టుబడి, భూగోళం చుట్టు కొలతలో 5% పొడవు భూమి ఇంకా తక్కువ పడ్డది కాబట్టి తాను ఇచ్చిన మాటకు కట్టుబడి తక్కువ పడిన 5% స్థలానికి బదులుగా మహాబలి చక్రవర్తి మోకరిల్లి తన సిరస్సును చూపగా, వామనుడు తన మూడవ అడుగును అతని శిరస్సుపైన మోపి, మహా బలిచక్రవర్తిని ఓడించాడు. కాబట్టి వామన మూర్తి భారతదేశ క్రీ.పూ. ఖగోళ శాస్త్రజ్ఞుడు అని ప్రపంచానికి తెలియపరచడానికి చేసినదే ఈ పరిశోధనా పత్ర సారాంశం. ఆ తర్వాత శ్రీమహావిష్ణువు బలిచక్రవర్తి యొక్క దానగుణాన్ని మెచ్చుకొని అతన్ని పాతాళ లోకానికి రాజును చేశాడు.

భారతదేశంపై విదేశీయుల దండయాత్రలు మరియు బ్రిటీషు వారి పరిపాలనలో ప్రాచీన భారతీయుల శాస్త్రీయ విజ్ఞానము కొల్లగొట్ట బడింది. ఇందులో భాగంగానే క్రీస్తు పూర్వం వామనుడు తెలియజేసిన ఊహాజనిత "మూడు అడుగుల సిద్ధాంతం" యొక్క రూపు రేఖలు మారిపోయాయి. క్రీస్తు పూర్వపు భారతీయ శాస్త్రజ్ఞుల పేర్లు, వారి యొక్క పరిశోధనల యొక్క రూపురేఖలు మారిపోయాయి. ఇక్కడ అసంపూర్తిగా మిగిలి వున్న వామనమూర్తి అవతారము చరిత్రను గురించి ధ్యాన దృష్టితో పరిశోధన చేయగా అగుపించిన దృశ్యమాలిక ఈ పరిశోధనా పత్రము.

వామనమూర్తి బలిచక్రవర్తి నుండి దానంగా పొందిన మూడు అడుగుల భూమిని కైవసం చేసుకోవడానికి గాను వామనుడు భూమిపైన 'మూడు అడుగులను' ఎక్కడెక్కడ, ఏయే ప్రదేశాల్లో ఎలా వేశాడు అని భౌతికముగా చరిత్రకారులు, చిత్రకారులు, శిల్పకారులు మరియు పురాతన పండితులు కూడా సరిగ్గా చెప్పలేక పోయారని నా భావన. దీనికి కారణం వామనావతారం చరిత్ర సంపూర్ణంగా వున్నట్లుగా అగుపించడం లేదు. మనకు ఇప్పుడు వేదాలు పూర్తిగా లభించడం లేదు. వేదాలలో కొంత భాగం విదేశీయులచే తస్కరించ బడ్డాయని పెద్దలు చెబుతూ వచ్చారు. వేదాలను తస్కరించిన వారు వేదాలలోని గొప్ప గొప్ప విషయాలను మాత్రమే దొంగిలించి ఉంటారు. అనగా వేదాలలోని శాస్త్రీయ విజ్ఞానం, శాస్త్రజ్ఞుల జీవిత చరిత్ర, వారియొక్క పరిశోధనా సారాంశాలతో పాటు "వామనావతార" చరిత్రను కూడా తస్కరించి వుంటారని, లేదా కొంత భాగం కాలగర్భంలో కలిసిపోయి ఉంటుందని నేను అనుకుంటున్నాను.

ఈ వ్యాసంలో పాత చిత్రాలు మరియు శిల్పాల చిత్రాలను సేకరించి ముద్రించాను. వాటిని గమనించ గలరు. **– టి. భూమయ్య చారి.**

**ఇన్నోవేటర్ల ఆలోచనలు ఎంత భిన్నంగా ఉంటాయో! అని చెప్పటానికి భూమయ్యచారి ఆలోచన ఒక ఉదాహరణ. నిజానిజాల సంగతి పక్కన పెడితే, కొత్త ఆలోచన ప్రపంచానికి పరిచయం చేసిన వాడయ్యాడు. ఒక సామాన్యుడు, పెద్దగా చదువుకోని వాడికి ఇటువంటి వినూత్న ఆలోచన రావటం గొప్ప విషయం. ఇటువంటి ఆలోచనలను చిన్నారులలో రేకెత్తించేలా మన విద్యా విధానాన్ని రూపొందించాలని ప్రయత్నాలు జరుగుతున్నాయి. మన ప్రాచీన విజ్ఞానానికి ప్రాముఖ్యత కల్పించేలా విద్యాబోధన కల్పించేలా రూపొందించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ విషయాన్ని భూమయ్య చారి ముందే ఆలోచించి నట్టుగా భావిస్తోంది పల్లెసృజన. ఆయనకు 'పల్లెసృజన' మనసారా అభినందనలు తెలియజేస్తోంది.**

**పైన వివరించిన వామనావతార సిద్ధాంతంపై కుతూహలం ఉన్న పాఠకులు భూమయ్య చారి గారితో (ఫోన్ : 97042 25105) సంప్రదించ గలరు.**



# 'పునాది స్థాయి ఇన్నోవేషన్ల'తో గ్రామీణ యువతకు స్వయం ఉపాధి



- వీరరాఘవ రెడ్డి

గ్రామల్లో యువతీ యువకులు వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులు, ఇతర కారణాల రీత్యా ఉన్నత చదువులు చదవలేక పోతున్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే మన దేశంలో ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత స్థాయి చదువులకు వెళ్తున్న యువత కేవలం 23 శాతం. అంటే 77 శాతం యువత ఉన్నత చదువులు చదవలేక పోతున్నారు. ఎంతోమంది ఉపాధి కోసం ఎదురు చూపులు చూస్తున్న సంగతి అందరికీ విదితమే. తమ చదువుకు తగిన ఉపాధి లభించటం లేదని కొందరు, ఏదైనా ఉద్యోగం సాధిద్దామంటే తగినంత చదువు చదవలేక పోయామే అని కొందరు, ఏదైనా వ్యాపారం చేసుకుందామంటే బ్యాంకులు ఎలాంటి తనఖా లేకుండా తమకు రుణం ఇవ్వటం లేదని కొందరు..... ఇలా ఎన్నో రకాలుగా ఆలోచిస్తూ, ఏమి చెయ్యాలో తెలీక నిస్సహాయంగా గ్రామ యువత కాలం గడుపుతున్నారు.

ఇలాంటి యువత కొరకు తమ గ్రామంలోనే వుండి, తాము తల్లిదండ్రులపైన ఆధార పడకుండా తమ ఖర్చులకు అవసరమైన ధనాన్ని తామే సంపాదించుకోవటంతో పాటు తామే కుటుంబానికి కాస్త చేదోడుగా తయారవుతూ, తమను తిట్టిన నోళ్ళే పొగిడేలా తయారు కావడానికి అవసరమైన ఎన్నో పునాది స్థాయి ఇన్నోవేషన్లను 'పల్లెసృజన' వెలుగులోకి తెచ్చింది. ఏ పని చేస్తున్నామన్నది ముఖ్యం కాదు, తాము చేస్తున్న పని ఎంత మందికి ఉపయోగ పడుతున్నది, దానివల్ల తాము ఎంత సంపాదిస్తున్నాము, గతంకన్నా ఇప్పుడు మనపైన ఎంత గౌరవం పెరిగింది అన్నది ఆలోచిస్తే చాలు మీ భవిష్యత్తును మీరే తీర్చి దిద్దుకున్నవారు అవుతారు. ఈ పరంపరలో 2021 జులై–ఆగస్టు సంచిక నుండి యువత ఉపాధి కొరకు వెలుగులోకి వచ్చిన ఇన్నోవేషన్లను గురించి తెలియజేస్తోంది 'పల్లెసృజన'.

## ప్రకృతి వ్యవసాయానికి తోడుగా 'పల్లెసృజన' ఇన్నోవేషన్లతో యువతకు ఉపాధి, రైతులకు పెట్టుబడిలో ఊరట

'పల్లెసృజన' వెలుగులోకి తెచ్చిన గ్రామీణ ప్రజల పునాది స్థాయి ఆవిష్కరణలు ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులకు ఏవిధంగా ఉపయోగ పడతాయి? వాటి ద్వారా గ్రామీణ యువత తమ గ్రామంలోనే ఉపాధి ఎలా పొందవచ్చు అన్న అంశమే ఈ వ్యాసం.

ప్రస్తుతం దేశంలో ముఖ్యంగా మన తెలుగు రాష్ట్రాల్లో వ్యవసాయ పద్ధతులు రెండు విధాలుగా చేస్తున్నారు రైతులు. అవి 1. రసాయనాలు, హైబ్రిడ్ విత్తనాలతో కూడిన వ్యవసాయం, 2. దేశీ విత్తనాలు, ప్రకృతి పద్ధతిలో చేస్తున్న సేంద్రియ వ్యవసాయం.

మన రైతుల్లో పెద్ద కమతాలు అంటే 2 హెక్టార్లకు పైగా భూమి కలిగిన రైతులు చాలా తక్కువ మంది ఉన్నారు. అదేవిధంగా రెండు హెక్టార్లకు లోపు పొలం కలిగిన రైతులు ఎక్కువ మంది ఉన్నారు. పెద్ద కమతాలు కలిగిన రైతులు ట్రాక్టర్ వంటి భారీ యంత్రాలను ఎక్కువగా వినియోగిస్తున్నారు. అదేవిధంగా చిన్న, సన్నకారు రైతులు వాటిని కిరాయికి తీసుకుని వాడుకుంటున్నారు. భారీ యంత్రాలను కొనటానికి 7 నుంచి 8 లక్షల రూపాయలు కనీసం ఖర్చవుతాయి. పైగా నిర్వహణ, ఇంధనం ఖర్చులు కూడా ఎక్కువే. 5 ఎకరాల లోపు పొలం కలిగిన రైతులకు 50 వేల రూపాయల లోపు ఖరీదులో లభించే చిన్న పరికరాలు చాలు. ఈ పరికరాలను యువకులు ఏర్పాటు చేసుకోవటం ద్వారా సన్నకారు రైతులకు తక్కువ ఖరీదుతో కిరాయికి వస్తుంది అని వారినే లక్ష్యంగా చేసుకుని వారి వ్యవసాయ పనుల్లో తోడ్పడటం ద్వారా గ్రామీణ యువత అద్భుతమైన ఉపాధి పొందవచ్చు.

ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో సూక్ష్మ జీవులు, వాన పాములు, దేశీ విత్తనాలు, మిశ్రమ పంటల నిర్వహణ, మిత్ర కీటకాలు, పరపరాగ సంపర్కము చేయు కీటకాలు మరియు ప్రకృతిలో గల వృక్ష







సంబంధ కషాయాలు తేమను నిలుపగల వ్యవస్థ ఏర్పాట్లు ఇవి చాలా ముఖ్యము. వీటివలన మాత్రమే ప్రకృతి సేద్యపు పద్ధతులలో పంటలను పండించ గలుగుతారని ప్రకృతి వ్యవసాయ ప్రవీణులు పండించి నిరూపిస్తున్నారు. కాబట్టి రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపేలా చేయటం, వారికి అవసర మైన సేంద్రియ పురుగు మందులు, ఎరువులను సరఫరా చేయుటం ద్వారా కూడా అదనపు ఉపాధి పొందవచ్చు. సేంద్రియ పురుగు మందులు అంటే కషాయాలు, ద్రావణాలు తయారు చేసి రైతుకు నేరుగా విక్రయించడం. ఎరువులు అంటే ఎండా కాలం రైతుల పొలాల్లోని వ్యవసాయ వ్యర్థాలను వారు పొలంలో కాల్చివేయకుండా వాటిని సేకరించి, కంపోస్టు ఎరువుగా తయారు చేసి ఆ ఎరువును మళ్ళీ రైతుకు విక్రయించడం లాంటి పనులతో గ్రామాల్లోనే ఉపాధి లభిస్తుంది.

మన గ్రామాలు బాగు పడాలంటే గ్రామాల డబ్బు గ్రామాల లోనే ఉండాలి. పట్టణాల డబ్బు గ్రామాలకు రావాలి అంటే పైవిధంగా గ్రామీణ జీవనం ఉండాలి. రసాయన వ్యవసాయం మన సంపదను గ్రామ బాహ్యంగా వున్న బహుళజాతి కంపెనీలకు పంపిస్తుంది. మన గ్రామాల నుండి సంపద బైటకు వెళ్తుంది.

ఇంకొక ముఖ్యమైన విషయం ఏమిటంటే ప్రకృతి వ్యవసాయ ప్రవీణులు భూమి ఏవిధంగా ఉండాలో, నిర్వహించాలో చేబుతున్నారు. వ్యవసాయ భూమిపై భారీ ట్రాక్టర్‌లతో దుక్కులు నడపటం మంచిది కాదు. వ్యవసాయ భూమిలో ఒక చదరపు అడుగు 32 కిలో గ్రాముల బరువు మాత్రమే వాడితే భూమి నిర్మాణము పాడవదు అని సుభాష్ పాలేకర్ గారు అంటున్నారు. భూమి పైనుంచి 4 నుండి 5 అంగుళాల లోపు వరకు మాత్రమే భారం పడేలా ఎద్దులతో లేదా చిన్న యంత్ర పరికరాలు అంటే 200 నుండి 300 కిలోల బరువు కలిగిన వాటితో కూడిన గొర్రు, గుంటకలతో సేద్యం చేసుకోవాలి. ఈవిధంగా సేద్యపు పద్ధతులను అనుసరిస్తే భూమిపై పెద్ద వత్తిడి లేకపోవటం వలన సారవంతమైన మట్టిని రక్షించుకోవచ్చు. అన్న విషయాన్ని రైతులకు తెలియజేయటం ద్వారా వారిని ప్రేరేపించాలి.

పెద్ద ట్రాక్టర్‌లు దాదాపు 4 టన్నులకు పైగా బరువుంటాయి. అందువలన భూమి పైపొరపై అధిక వత్తిడి పడి భూమి లోపల గట్టితనం ఏర్పడుతుంది. దీనివలన సూక్ష్మజీవులు, వానపాములు ఏర్పరచిన భూ సూక్ష్మ రంధ్రాలు మూసుకుపోయి, వర్షపునీరు భూమిలోపలికి ఇంకదు. అందుకే భూమిపై వర్షపునీటి ప్రవాహం పెరిగి సారవంతమైన మట్టిని తీసుకుపోవటం వలన భూ క్షయం జరుగుతోంది. అందుకే పోషకాలు, సేంద్రియ పదార్థం అంతా వెళ్ళిపోయి నిర్జీవమైన మట్టి మాత్రమే మిగులుతోంది. వానపాములు భూమిలో 15 అడుగుల లోతు వరకు

















'డబ్ల్యు' (W) ఆకారంలో సంచరిస్తూ జీవిస్తాయి. ఈ విధంగా ఏర్పడిన రంధ్రముల వలననే వర్షపు నీరు భారీగా భూగర్భంలోకి ఇంకి భూగర్భ జలాలు పెరుగుతాయి. పెద్ద ట్రాక్టర్‌లు వాడటం వలన, వానపాములు ఉనికి లేకుండా పోవటం వలన చాలా దుష్ఫలితాలు ఉంటాయి. రైతులకు పెట్టుబడి భారం పెరుగుతుంది. పంటలు రోగ నిరోధక శక్తిని కోల్పోయి, మట్టికి తేమను నిలుప గలిగే పోషకాలను స్థిరీకరించే వ్యవస్థ లేక పోవటం వలన పంటలకు సరియైన పోషకాలు కావాల్సిన పరిమాణంలో అందక పంట ఎదుగుదలపై ప్రభావం చూపుతుంది. పంటలు చీడపీడలను తట్టుకోలేక, తెగుళ్ళను నిరోధించుకోలేక పండ కుండా వెుండిబారి పోతున్న పరిస్థితులను మనము ప్రస్తుతం చూస్తున్నాము.

కనుక మన వ్యవసాయం బాగుపడాలంటే ముందుగా తక్కువ బరువు కలిగిన యంత్ర పరికరాలను ఉపయోగించుకొని చేసుకోవటం ఉత్తమం. ఇందుకు కావలసిన చిన్న పరికరాలు అంటే గొర్రు, గుంటకలతో సేద్యం చేసుకోవచ్చు. యంత్రాలు మరియు మానవ శ్రమతో ఈ పరికరాల ద్వారా విత్తనాలను విత్తుకోవచ్చు. వరి, చిరు ధాన్యాలు, మిరప, ప్రత్తి, వేరుశనగ వెుదలైన విత్తనములను విత్తుకోవటానికి విత్తన పరికరములు మరియు టమోట, వంగ, బంతి, మిరప  మొదలైన పంటలను నారు నాటే పరికరాలతో అతి తక్కువ మంది కూలీలతో నిర్వహించుకోవచ్చు. పంటల వరుసల మధ్య వచ్చు కలుపు నివారణకు అవే చిన్న యంత్ర పరికరాలు లేదా చేతులతో లాగే గొర్రు, గుంటకలను ఉపయోగించి, కలుపు నివారణ చేయవచ్చు. ఇవన్నీ 'పల్లెసృజన' పునాది స్థాయి ఆవిష్కరణలలో ముఖ్యమైనవి.

పంటలపై వచ్చు చీడపీడల నివారణకు పురుగు మందులు పిచికారి చేసేందుకు వీడర్లకు ఏర్పాటు చేయబడ్డ స్ప్రేయర్ల ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు,  రైతు పెట్టుబడి ఖర్చులు కూడా గణనీయంగా తగ్గుతాయి, వీటిని రైతుకు అందిస్తే యువతకు ఉపాధి లభిస్తుంది.

వరికోత నూర్పిడి యంత్రాలు, చిరు ధాన్యాలు, పప్పు ధాన్యాలు, వేరుశన, వెుక్కజొన్న నూర్పిడి మరియు వేరుశనగ విత్తనాల ను ఒలచటం, పచ్చి గడ్డిని ముక్కలుగా చేయటం లాంటి పనులను ఈ చిన్న యంత్రాలతో చేసుకోవచ్చు.

**ఉపాధి కొరకు 'పల్లెసృజన' పునాది స్థాయి ఆవిష్కరణల వివరాలు:**

ఈ ఆవిష్కరణలను ఎలాంటి సాంకేతిక విజ్ఞానం, అక్షర జ్ఞానం లేనివారు కూడా సులభంగా వినియోగించకోవచ్చు, అవసరమైనప్పుడు మీ గ్రామాల్లోనే మరమ్మత్తులు చేసుకోవచ్చు.

వీటిలో ముఖ్యమైన పరికరాలు, వీడర్ మరియు దానికి అనుసంధాన పరికరాలైన గొర్రు, గుంటక, రొటోవేటర్, ట్రాలీ, స్ప్రేయర్, వరి మరియుజొన్న పంటలు కోసే పరికరం లాంటివెన్నో ఇప్పటికే రైతులు వినియోగించుకుంటూ తమ పెట్టుబడులను తగ్గించుకుంటున్నారు. నారు నాటే పరికరాలు, విత్తనం వేసే పరికరాలు, కలుపు తీసే పరికరాలు, ఇంటా ఎన్నో చిన్న చిన్న పరికరాలను పల్లె సృజన వెలుగులోకి తెచ్చింది. గ్రామాల్లో యువత ఒక బృందంగా ఏర్పడి ఈ చిన్న పరికరాలను కొనుగోలు చేసి రైతులకు ఉపయోగ పడేలా చేయటం వల్ల మంచి ఉపాధి లభిస్తుంది.

ఈ పరికరాలను ఏర్పాటు చేసుకొని చిన్న, సన్నకారు రైతులకు కిరాయికి మీరే నడపటం ద్వారా యువతకు అద్భుతమైన ఉపాధితో పాటు రైతుకు పెట్టుబడి ఖర్చు తగ్గుతుంది, భూమిని కూడా కాపాడినట్లు అవుతుంది. పైగా రైతు కూలీలు లభించటం లేదన్న సమస్యను తీర్చినట్లు అవుతుంది. ఇంతటి బహువిధ లాభాలు కలిగిన పనులను చేసుకోవటం ద్వారా యువత ఉపాధితో పాటు పర్యావరణాన్ని, సమాజ ఆరోగ్యాన్ని కూడా కాపాడిన వారవుతారు.

వివరాలకు సంప్రదించండి : **వీరరాఘవ రెడ్డి, ఫోన్ : 81257 99904 / సుభాష్ చందర్, ఫోన్ : 96528 01700**







### 49వ జాతీయ శోధయాత్ర

# తూర్పు ఉత్తర ప్రదేశ్ నుంచి అసాధారణ సందేశం!

## ఉత్తర ప్రదేశ్ లోని బల్లియా మరియు ఘజీపూర్ జిల్లాలో 20-26 జూన్, 2023 తేదీల్లో జరిగిన శోధయాత్ర 3వ భాగం



స్వేచ్ఛానువాదం : జమ్మలమడక శశిమోహన్

**(గత సంచిక తరువాత)**

మేము యాత్రను కొనసాగిస్తూ దౌలత్‌పూర్ చేరుకోగానే సురేష్ రాయ్ గారిని కలిశాము. ఆయనకి 2005లో హెక్టారుకి 390 క్వింటాళ్ళ 'సుఖసాగర్' ఉల్లిపాయలు రికార్డు స్థాయిలో పండించినందు రాష్ట్ర స్థాయి పురస్కారం లభించింది. ఈ సుఖసాగర్ ఉల్లిరకం బెల్జియం దేశం నుంచి బెంగాల్‌కి వచ్చి, అక్కడి నుంచి ఇప్పుడు ఉత్తర ప్రదేశ్‌లోని బిల్లియా, గాజాపూర్‌లలో చాలా విరివిగా పండిస్తున్నారు. మెకానికల్ ఇంజనీరింగ్ చదువుకోవటం వలన ఆ ప్రాంతంలోని కొద్దిమందిలో ఒకడిగా నీటి నుంచి భూగర్భ జలాల నుంచి వచ్చే నీటిలోని ఇనుమును తీసివేసి వాడుతున్నాడు. దీనికతను సాధారణ ప్లాస్టిక్ పైపులు వాడకుండా ఇనుప పైపులు, ఇత్తడి ఫిల్టర్‌లను వాడాడు. చుట్టుపక్కల వాళ్ళు ఎంత నిరుత్సాహ పరిచినా ఆయన తన పద్ధతి మార్చుకోలేదు. ఇప్పుడు ఎంతో మంది వచ్చి ఆయన పంపునుండి వచ్చే తియ్యటి నీటిని రుచి చూసి మెచ్చుకుంటున్నారు. మాకు వీడ్కోలు పలుకుతూ ఆయన వరిగడ్డితో తయారు చేసిన 'దిళ్ళు' (తలగడలు) చూపించారు. చాలా రుచికరంగా వున్న శనగపిండి, ఇంట్లో చేసిన బెల్లం, అల్లం, మిరియాలు, పసుపు వేసి చేసిన లడ్డులు రుచి చూపించారు.

తర్వాత మేము కలిసిన వ్యక్తి 'దివాకర్ రాయ్'. ఆయన కూడా ఎంతో మంది నిరుత్సాహ పరిచినా ధైర్యం, పట్టుదల కోల్పోకుండా ఒక పవర్ వీడర్ యంత్రానికి కొన్ని మార్పులు చేసి వీటి ద్వారా పంటలకు ఎరువులు అందజేశాడు. నాలుగు సంవత్సరాల తరువాత పనికిరాని వస్తువులతో ఫర్టిలైజర్ కమ్ సీడ్ ట్రిల్లర్ తయారు చేశారు. (భూమిలో రంధ్రం చేసి విత్తనం వేసి, ఎరువు వేసి మట్టితో మూసి వేస్తుంది) అదేవిధంగా స్ప్రేయర్‌కి మూడవ వరుస కల్పించి స్ప్రేయర్ పనితీరును మెరుగు పడేలా చేశాడు. ఈయన తను చేసిన వ్యవసాయ ఉపకరణాలను తన గ్రామమైన అవతాహిలో తోటి రైతులకి బాడుగకి యిస్తుంటాడు. క్రమంగా ఇతను ఘాజీపూర్ జిల్లా లోని కొన్ని గ్రామాలకు కూడా యివ్వటం ప్రారంభించాడు. 'లోచెన్' గ్రామంలోని రైతు 'జితేందర్ రాయ్' గోడౌన్‌లలో ఉల్లిగడ్డలు ఎక్కువ కాలం నిలువ చేయటానికి దానిలోని శీతోష్ణస్థితి, గాలిలో తేమలను నియంత్రించటంతో దీనిని సాధించాడు. దీనికతను 15 – 30 అడుగులున్న గోడౌన్‌లో నాలుగు పెద్ద ఎగ్జాస్టర్ ఫ్యాన్‌లు, హాలోజన్ బల్బులు (గదిని చలికాలంలో వేడి చెయ్యటానికి) మొదలైన వాటిని ఉపయోగించి చాలా చవకగా శీతలీకరణ గోడౌన్‌ని తయారు చేసుకొన్నాడు. ఈయన ముందునుంచి శాస్త్రీయ పద్ధతిలో వ్యవసాయం చెయ్యాలని, తను స్వయంగా చేసి నలుగురికి చెప్పడానికి తన శాస్త్రీయ వ్యవసాయ జ్ఞానాన్ని నలుగురికీ పంచుతూ అందరూ లాభపడేలా సహాయం చేసే వ్యక్తి.

డాక్టర్ రామ్‌కుమార్ రాయ్ తన తనయుని పేర 'శివాన్స్' అనే ఎఫ్‌పిఓ ని స్థాపించి, రైతులకె సేంద్రియ వ్యవసాయం చెయ్యటం







నేర్పిస్తుంటాడు. అలాగే తమ వ్యాపారం లాభదాయకంగా చేసుకునేందుకు తోడ్పడుతూ ఉంటాడు. ఆ ప్రాంతంలో ఉండే నల్ల మన్ను అవిశ గింజలు పండించటానికి చాలా అనువైనది అయినప్పటికీ చాలా మంది రైతులు అనిశ్చితమైన మార్కెట్, వ్యవసాయంలో మెళకువలు తెలీక ఆ పంటను వెయ్యటం మానేశారు. డాక్టర్ రాయ్ త్రాషర్ వేగాన్ని సగానికి తగ్గించి కొన్ని బ్లేడ్‌లను తొలగించి అవిశ గింజలు నూర్పిడి పట్టడానికి తగ్గ యంత్రాన్ని రూపొందించాడు. దీనితో నూర్పిడి సులభమై పోయింది. తన యంత్రాన్ని, దానిని వాడే పద్ధతి తన ఎఫ్‌పిఓ సభ్యులతో పంచుకొన్నాడు. అందరూ లాభపడ్డారు. ఇప్పుడు వారి ఎఫ్‌పిఓ తాము పండించిన అవిశ గింజలు జర్మనీ, ఆస్ట్రేలియా, హంగేరీ, జెకోస్లో వేకియా మొదలైన దేశాలకి ఎగుమతి చేస్తున్నారు. మా యాత్ర జరుగుతున్నంతసేపు ఆయన కనపడ్డ రైతులందరికి అవిశ పంట వేసి లాభాలు పొందండని చెపుతూనే ఉన్నాడు. దానికి తను సహాయం చేస్తానని వాగ్దానం చేశాడు. మా హనీబీకి ఆయన ఈ అవిశ పొలంలో పరపరాగ సంపర్కం విషయంలో ఆయన చేసిన ప్రయోగాల కారణంగా ఇంతకు ముందే పరిచయం అయ్యాడు.

డా. రాయ్ గారు ఈ అవిశ గింజలను ఇతర దేశాలకు ఎగుమతి చెయ్యటం వెనక ఉన్న వివరాలని అందరికీ తెలియజేశారు. వీరి పెద్దన్న గారి స్నేహితుడు బీరేంద్ర కుమార్ లెక్సంబర్గ్‌లో ఉంటూ తనకి 10 కిలోల అవిశ గింజలు కావాలని అడిగాడు. అది బాగానే ఉంది. రెండోసారి ఆయన వీరి ఊరికొచ్చినప్పుడు 50 కిలోల అవిశ గింజలు కొని లక్ష రూపాయలు యిచ్చాడు. అప్పుడు ఒక కిలోల అవిశ గింజలు కేవలం 50 రూపాయలు ఉన్నది. ఇదేంటని అడిగితే అదంతే నేనున్న దేశంలో దీని ధర అంతకన్నా ఎక్కువ అన్నాడు. అంత తేడానా అని ఆశ్చర్య పోయారు. 2018లో డా. రాయ్ కొంతమంది వ్యాపార ప్రతినిధులతో ఐరోపా దేశాలు తిరిగినప్పుడు అక్కడ అవిశ కిలో రూ. 3,000/- పలుకుతోందని గ్రహించారు. ఆయన కళ్ళు తెరుచుకొనటమే కాక తన ఎఫ్ పిఓ సభ్యులందరికి ఎంతో మేలు చేసే ఆవకాశం దొరికిందని తను ఆనందపడి పోయాడు. దానితో తిరిగి స్వదేశానికి వచ్చిన తరువాత తన ఎఫ్‌పిఓ ద్వారా ఇతర దేశాలకి అవిశ గింజలు ఎగుమతి చెయ్యటం ప్రారంభించాడు. అది అంత తేలిక కాలేదు. దానికి చాలా శ్రమ పడాల్సి వచ్చింది. ఎన్నో నిబంధనలను పాటించాల్సి వచ్చింది.

ముందుగా తమ అవిశ గింజలలో క్రిమి సంహారక మందులు కనిష్ఠ స్థాయిలో ఉన్నాయని, వాటిని 'బనారస్ హిందూ విశ్వ విద్యాలయం, ఐఐటి, వారణాసి' కి పంపి వాటికి పరీక్షలు చేయించాడు. తరువాత అవిశ గింజలలోని ఒమెగా-3 నూనెను వేరుచేసి క్యాప్సుల్స్‌గా చెయ్యటం ప్రారంభించాడు. ఇది చాలా ఖరీదైన కాడ్‌లివర్ ఆయిల్. మాత్రలకన్నా చాలా చవకైనది అని నిరూపించాడు. తను తయారు చేసిన క్యాప్స్యూల్స్ 2 సంవత్సరాలైనా సాధారణ వాతావరణంలో నిలువ చేసుకోవచ్చునని ప్రయోగాత్మకంగా నిరూపించాడు.

ఇది చేపనూనె స్థానంలో శాఖాహార నూనెతో చేసిన మేలైన చవకైన మాత్రలని నిరూపించి ఎగుమతులు ప్రారంభించాడు. అవిశె గింజలు యదాతథంగా కాక వాటి నూనెతో మాత్రలు చేసి ఎగుమతి చేస్తే చాలా మంచి లాభాలు వస్తాయని నిరూపించి, తన ఎఫ్‌పిఓ ద్వారా ఎగుమతులు చేశాడు. ఇదే కాక ఆయన ఐసిఎఆర్ ఆధ్వర్యంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వెజిటబుల్ టెక్నాలజీ ద్వారా 2019లో ప్రాసెస్ పేటెంట్ పొందాడు. ఇపుడాయన ఆ పదార్థాలను, మాత్రలు, క్యాప్స్యూల్స్‌ను యుఎఇ, ఖతార్, ఎమన్ లాంటి దేశాలకు ఎగుమతి చేస్తున్నారు.

**(వచ్చే సంచికలో మరికొన్ని విశేషాలు)**







# జాతీయ అవార్డు పొందిన గ్రాస్‌రూట్స్ ఇన్నోవేషన్లు

- 'ఎన్.ఐ.ఎఫ్. వారి
రెడీ టు సేల్' ప్రచురణ సౌజన్యంతో...
స్వేచ్ఛానువాదం : జమ్మలమడక శశిమోహన్

## వ్యవసాయ వ్యర్థాలను ఎరువుగా మార్చే యంత్రం

**సమస్య - పరిష్కారం:**

సేంద్రియ వ్యవసాయ విధానంలో 'కంపోస్టు' ఎరువుకున్న ప్రాధాన్యత మరి దేనికీ లేదు. వ్యవసాయ వ్యర్థాలు, ఇళ్ళలోని చెత్తతో కంపోస్టు చేసుకోవచ్చు అని అందరికీ తెలుసు. కాకపోతే దానికి సాధారణంగా 3–4 నెలల సమయం పడుతుంది. ఈ కాల పరిమితిని తగ్గించే యంత్రాలు విదేశాల్లో మాత్రమే లభించేవి. కానీ 'ఉర్మెల్ సింగ్ ధోనీ' అనే రాజస్థాన్‌కు చెందిన ఇన్నోవేటర్ ఈ ప్రక్రియని కేవలం 25 నుండి 40 రోజుల లోపలే చేసే పరికరాన్ని కనుగొన్నాడు. అతను చెప్పనదాని ప్రకారం ఈ యంత్రం ద్వారా కంపోస్టు తయారు చేయటానికి టన్నుకు కేవలం 2 రూపాయలు ఖర్చవుతుంది.

**పరికరం:**

చెత్తను తిరగవేయటం యంత్రం సహాయంతో జరుగుతుంది. ఈ యంత్రాన్ని ట్రాక్టర్‌కు అనుసంధానం చేసుకోచవచ్చు. యంత్రంలో భాగంగా ఒక రోటర్ షాఫ్ట్‌కు కొన్ని బ్లేడ్లు అమర్చబడి వుండి ఆ బ్లేడ్లు తిరుగుతూ చెత్తను తునకలు చేస్తూ, తడి కూడా అందజేస్తాయి. ఎండా కాలంలో 5 రోజులకోసారి, చలి కాలంలో 7 రోజులకోసారి చొప్పున 5–6 సార్లు చెత్త కుప్పపైకి ఈ యంత్రాన్ని తోపుకుంటూ వెళ్ళితే చాలు అదే చెత్తను కలిపి నీరు అందించటం వల్ల ఆ చెత్త కంపోస్టుగా తయారవుతుంది.

**సాంకేతిక వివరాలు:**

- 400 టన్నుల చెత్తను ఒక గంటలో కలియ గలుపుతుంది.
- గంటకు మూడున్న నుంచి 4 లీటర్ల డీజిల్ ఖర్చవుతుంది.
- 50 హెచ్‌పి ట్రాక్టర్‌కు దీన్ని అనుసంధానం చెయ్యవచ్చు.
- రోటర్ 16 అంగుళాల వ్యాసం, 9 అడుగుల పొడవు కలిగి వుండి, 9 బ్లేడ్లు అమర్చబడి వుంటాయి.
- క్రోమ్ స్టీల్‌తో తయారు చేయబడిన ప్రత్యేకమైన గేర్‌బాక్స్ సహాయంతో వేలకొద్ది టన్నుల వ్యవసాయ వ్యర్థాలను, గృహ వ్యర్థాలను కంపోస్టుగా తయారు చేసుకోచవచ్చు.








❀ రోటర్‌ను క్రిందకు, పైకి కదపటానికి అనువుగా హైడ్రాలిక్ సదుపాయం కలదు.

❀ 2000 లీటర్ల సామర్థ్యమున్న నీటి ట్యాంకు అమర్చబడి వుంటుంది.

**ముఖ్యాంశాలు:**

❀ ఈ యంత్రం సహాయంతో 120 నుండి 150 రోజుల్లో తయారయ్యే కంపోస్టు 25-40 రోజుల్లోనే తయారు చేయవచ్చు.

❀ పేడ కంపోస్టుకన్నా ఈ వర్మి కంపోస్టులో పోషక విలువలు ఎక్కువ.

❀ ఈ పనంతా ఒకేవ్యక్తి చేసుకోవచ్చు.

❀ నిరుద్యోగులకు, ఎక్కువ కంపోస్టు అవసరమైన వారికి ఇది ఎంతో అనువైన యంత్రం.

❀ నలుగురు నిరుద్యోగులు ఈ యంత్రాలను పట్టణాల్లో ఏర్పాటు చేసుకుంటే వారికి ఉపాధి, రైతులకు తక్కువ ధరలో సేంద్రియ ఎరువు అందించటంతో పాటు, పట్టణాలను చెత్త దుర్గంధం నుండి కాపాడి ఆరోగ్యకరమైన వాతావరణం అందించవచ్చు.

**పురస్కారాలు:**

❀ ఇన్నోవేటర్ 'గుర్మిల్‌సింగ్ ధోన్సీ' కి ఎన్‌ఐఎఫ్ వారు 2012లో 'ఉత్తమ సాంప్రదాయ జ్ఞానం' బహుమతిని అందజేశారు.

## పాలు పితికే యంత్రం

**సమస్య - పరిష్కారం :**

డెయిరీ ఫారంలు, ఎక్కువ పాడిపశువులు వున్న వారికి పశువులనుండి పాలు పితకడం ప్రధాన సమస్య. నేర్పరులైన కూలీలు లభించటం కూడా దుర్లభంగా మారుతోంది. పైగా చేత్తో పితకడం అన్నది ఆరోగ్యకరమైన పద్ధతి కాదు అన్న భావన ప్రబలుతోంది. పాలు పితకటానికి యంత్రాలున్నా, చాలా ఎక్కువ పెట్టుబడి కావాల్సి వస్తోంది. ఈ సమస్యకి పరిష్కారంగా కర్నాటకకు చెందిన 'రాఘవ గౌడ' తక్కువ ఖర్చులో పాలు పితికే యంత్రాన్ని తయారు చేశాడు.

**పరికరం:**

ఇది చేతితో నడిపే విధంగా, యంత్ర సహాయంతో పని చేసే విధంగా రెండు రకాలుగా తయారు చేశాడు. తక్కువ పాడి పశువులున్న వారు కూడా దీనిని కొనుగోలు చేసి ఉపయోగించుకోవచ్చు. దీన్ని



ఉపయోగించటం చాలా సులభం. స్త్రీలు కూడా సులభంగా ఉపయోగించుకోవచ్చు.

**సాంకేతిక వివరాలు:**

❀ ఈ యంత్రం తయారీలో మేలురకపు స్టీలు ఉపయోగించ బడినది.

❀ 18 కిలోల బరువున్న చేతితో నడిపే ఈ యంత్రం సహాయంతో ఒకసారి, ఒక పశువు నుండి పాలు పితకవచ్చు.

❀ సెమీ ఆటోమేటిక్‌లో కరెంటు లేదా బ్యాటరీతో పని చేసే యంత్రాలు కూడా అందుబాటులో వున్నాయి.

**ముఖ్యాంశాలు:**

❀ ఒక పశువుకు పాలు పితకటానికి కేవలం 4 నుండి 6 నిమిషాలు పడుతుంది.

❀ నిమిషానికి ఒకటిన్నర నుండి 2 లీటర్ల పాలు పితక వచ్చు.

❀ చేత్తో పాలు పితకడం వుండదు కనుక పూర్తిగా ఆరోగ్య ప్రదాయమైనది.

❀ పశువుకు ఎటువంటి హాని కాని, అసౌకర్యం కాని కలగదు.

❀ ఎటువంటి ఖర్చు లేకుండా 8 నుండి 10 సంవత్సరాల వరకు పని చేస్తుంది.

**పురస్కారాలు:**

❀ 2005లో ఇన్నోవేటర్ రాఘవ గౌడకు ఈ యంత్రం కనిపెట్టి నందుకు గాను ఎన్‌ఐఎఫ్ వారు నాటి రాష్ట్రపతి అబ్దుల్ కలాం చేతులమీదుగా పురస్కారం అందించడ మైనది.

**వివరాలకు సంప్రదించండి:**

**సెల్ : 96528 01700 (సుభాష్ చందర్)**



విశేషాలు

# మే - జూన్ 2025 లో జరిగిన 'పల్లెసృజన' విశేషాలు






21-5-2025న హైదరాబాద్ లోని మహేంద్ర విశ్వవిద్యాలయం లో ఏర్పాటు చేసిన "ద డిజైన్ స్టుడియో ఎక్స్‌పో" ప్రదర్శనలో పల్లెసృజన ఇన్నోవేటర్లు యాకర గణేష్, వెల్లె శ్రీనివాస్‌లు తమ ఇన్నోవేషన్‌లను ప్రదర్శించడమైనది.



28-5-2025 న నలుగురు ఇన్నోవేటర్లు కృష్ణ, శ్రీనివాస్, హజ్రత్ మరియు చింతకాయల రాంబాబులు తమ ఇన్నోవేషన్లను గురించి ప్రముఖ సినీనటి, నటుడు నాగార్జున సతీమణి శ్రీమతి అమల గారికి వివరించటం జరిగింది.







28-4-2025న హైదరాబాద్ లోని ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాల అయిన 'గోకరాజు గంగరాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ' నుండి 30 మంది విద్యార్థులు, ప్రన్సిపాల్, హె.ఓ.డి.లు, ఫ్యాకల్టీలు 'పల్లె సృజన' కార్యాలయానికి విచ్చేయటం జరిగింది. ఇందులో గ్రామీణ స్థాయి ఆవిష్కరణల మీద మూడు గంటల పాటు ప్రజెంటేషన్‌లో సుభాష్, బ్రిగేడియర్ గణేశం గారు పాల్గొన్నారు. విచ్చేసిన అతిథులకు పల్లెసృజన ఇన్నోవేషన్లను గురింపు విపులంగా వివరించడం జరిగింది.



జూన్ 20న ప్రకాశం జిల్లా లోని కొలుముల గ్రామంలో జరిగిన "జ్ఞానశోధ" కార్యక్రమం గురించి మాజీ విశ్వహిందూ పరిషత్ జాతీయ కార్యదర్శికి పాల్గొన్న 'పల్లెసృజన' బృందం నివేదిక సమర్పణ.





25-6-2025 న నల్గొండ జిల్లా 'ఎల్లంల' గ్రామంలో "సిఎస్ఆర్ ప్రి లూమ్ స్కిల్ ట్రైనింగ్" మరియు 'ఆలేరు' లోని "నేచురల్ డై ట్రైనింగ్" ల పనితీరును సిఎస్ఆర్ మరయు పల్లెసృజన బృందం పరిశీలించినప్పటి చిత్రం.



మన 'పల్లెసృజన' ఇన్నోవేటర్ "చింతకింది మల్లేశం" జీవిత కథ ఆధారంగా నిర్మించిన "మల్లేశం" చిత్రం 2024వ సంవత్సరానికి గాను ఉత్తమ చిత్రంగా ఎన్నికైంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరుపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఫిలిం ఫెడరేషన్ ఛైర్మన్ 'దిల్ రాజు' గార్ల చేతుల మీదుగా చిత్ర దర్శకుడు రాజ్, హీరో ప్రియదర్శి, హీరోయిన్ అనన్యలు పురస్కారం అందుకుంటున్న దృశ్యం.




03-5-2025న మలేషియాకు చెందిన "మాస్త్రో గ్లోబల్ యూనివర్శిటీ" వారు హైదరాబాద్ లోని తమ భారత కార్యాలయంలో 'పల్లెసృజన' ఇన్నోవేటర్ "అల్లాడి ప్రభాకర్"ను "గౌరవ డాక్టరేట్"తో సత్కరించారు.




12-6-2025న ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు తమ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని 'పల్లెసృజన' ఇన్నోవేటర్ "కొల్లి నాగ శ్రీనివాన్"కు వ్యవసాయంలో ఆచరించిన వినూత్న పద్ధతులకు గాను "సిఆర్ఐ-2014" పురస్కారాన్ని అందజేయటం జరిగింది.



24-6-2025 న ఉండి కృషి విజ్ఞాన కేంద్రం (కెవికె) వారు పశ్చిమ గోదావరి జిల్లా 'మన లామ్'లో మార్టేరు ఏడి గారు 'పల్లెసృజన' ఇన్నోవేటర్ "కొల్లి నాగశ్రీనివాస్"ను ఎన్జీ రంగా సంస్థ వారు ఇచ్చిన అభినందన పత్రంతో సన్మానించడం జరిగింది.

# యువత అవగాహనకై ప్రకృతిలో లభించే చెట్ల పేర్లు సంస్కృతం మరియు తెలుగు భాషల్లో

**సేకరణ : పర్యావరణ వేత్త "కొమెర అంకారావు (జాజి)"**



మారుతున్న కాలమాన పరిస్థితుల దృష్ట్యా ప్రస్తుతం నేటి యువతకు చాలా వరకు చెట్ల పేర్లు తెలియటం లేదు. వాటిని పిల్లలకు తెలియజేసే వారు కూడా కరువయ్యారు. ఈ విషయం అవగాహన చేసుకున్న పర్యావరణవేత్త "కొమెర అంకారావు (జాజి)" పల్లెసృజనకు తాను సంస్కృతం మరియు తెలుగు లో సేకరించిన చెట్ల పేర్లను తెలియజేస్తున్నాడు. వీటిని మీ చిన్నారులచేత తప్పక చదివించండి. వీలైతే మీ పరిధిలో వారు అడిగిన చెట్లను చూపించండి. ఇలా చేయటం వల్ల ప్రకృతి పట్ల చిన్నారుల్లో అవగాహన పెరుగుతుంది. భవిష్యత్తులో వారికి చెట్లపైన అవగాహన పెరిగి, పర్యావరణం రక్షించడానికి దోహద పడుతుంది. **చెట్ల పేర్లు (గత సంచిక తరువాయి)** **- ఎడిటర్**

| వ.సం. | సంస్కృతం | తెలుగు |
|---|---|---|
| 571 | మహానింబ | పెను వేప చెట్టు |
| 572 | మహానీలి | నల్ల దింటేన చెట్టు |
| 573 | మహాపత్రి | టేకు చెట్టు |
| 574 | మహాపీలు | పెద్ద వరగోకు |
| 575 | మహారాష్ట్రి | మరాఠి మొగ్గలు |
| 576 | మహా సర్పగంధి | పెద్ద సర్పక్షి చెట్టు |
| 577 | మహిసాక్షి | మహిసాక్షి |
| 578 | మహౌషధీ | మండూక బ్రహ్మి |
| 579 | మాతులుంగ | తియ్యమాది ఫలము |
| 580 | మాధవి | మాధవి తీగె |
| 581 | మాచి ఫలం | మాచి కాయ |
| 582 | మారిష్ట | పెరుగు తోట కూర |
| 583 | మార్జాల వృషణ | బూతపిల్లి గడ్డ |
| 584 | మాలతీ | మాలతీ తీగ |
| 585 | మాల్కమ్ గనీ | పిన్నమా వేరు |
| 586 | మాల్యపుష్ప | జనప చెట్టు |
| 587 | ముసలీ | నేల తాడి |
| 588 | ముస్తక | తుగ ముస్తలు |
| 589 | ముష్కక | మొక్కపు చెట్టు |
| 590 | మూర్వా | చాగ నాలమట్టలు |
| 591 | మూలక | ముల్లంగి |
| 592 | మూల ఫల | వేరు పనస పండు |
| 593 | మూలినీ | కురింజ చెట్టు |
| 594 | మూషిక పర్ణి | ఎలుక చెవి కూర |
| 595 | మృదంగ ఫల | పనస పండు |
| 596 | మృదు పుష్ప | దరిసేన చెట్టు |
| 597 | మేధికా | గోరింత చెట్టు |
| 598 | మేష విషాణికా | ఒద్ది చెట్టు |
| 599 | మోచ | బూరుగు చెట్టు |
| 600 | మోద | అజా |
| 601 | మైత్రేయ | అడవి సదాప |
| 602 | మ్లెచ్ఛ ఫల | కాపీ చెట్టు |
| 603 | మజ్జభూషణ | కుశ ధర్భగడ్డి |
| 604 | యవ | యవలు |
| 605 | యవనప్రియ | మిరియాలు |
| 606 | యవాస | పిన్ని దూల గొండ |
| 607 | యక్ష దృక్ | గచ్చ చెట్టు |
| 608 | యజ్ఞక | మోదుగ |
| 609 | యవనాల | జొన్నలు |
| 610 | యుగ్మఫల | దృష్టపు చెట్టు |
| 611 | యూధికా | గొడ్డు అగారక |
| 613 | రంగలత | నులిదడ చెట్టు |
| 614 | రంధ్రి | కిక్కిస గడ్డి |
| 616 | రంభా | అరటి |
| 617 | రక్త కార్పసీ | పమిడి పత్తి చెట్టు |
| 618 | రక్త చందన | రక్త చందనము |
| 619 | రక్త చిత్రిక | ఎర్ర చిత్రమూల |
| 620 | రక్తత్వచ | రామఫలము |
| 621 | రక్తనాళ | కొయ్య తోటకూర |

| వ.సం. | సంస్కృతం | – | తెలుగు |
|---|---|---|---|
| 622 | మునుగు | – | తామర |
| 623 | రక్త పిండాలు | – | చింగడ దుంపలు |
| 624 | రక్త పుష్ప | – | అరటి మామిడి |
| 265 | రక్త పుష్పక | – | బూడిద చెట్టు |
| 626 | రక్తఫలా | – | తియ్యదొండ కాయ |
| 627 | రక్తబిందు పత్ర | – | లక్ష్మణ పంజి |
| 628 | రక్తబీజ | – | వరుశనగ కాయలు |
| 629 | రక్త మరిచ | – | మిరప కాయలు |
| 630 | రక్త వాలుక | – | గంగ సింధూరం |
| 631 | రక్తంగీ | – | మంజిష్ట |
| 632 | రక్తాలు | – | చిలగడ దుంపలు |
| 633 | రక్తోత్పల | – | ఎర్ర కలువ పువ్వు |
| 634 | రసాల | – | మామిడి చెట్టు |
| 635 | రాజన | – | శిరి వేరు చెట్టు |
| 636 | రాజపర్ణి | – | తెల్ల పురుగుడు |
| 637 | రాజపీలు | – | పెద్ద వరగోగు |
| 638 | రాజఫల | – | పాలపండు |
| 639 | రాజలాబు | – | అనపకాయ |
| 640 | రాజాదని | – | పాలపండు |
| 641 | రాజార్క | – | తెల్ల జిల్లేడు |
| 642 | రాజీవ | – | ఎర్ర కలువ పువ్వు |
| 643 | రాస్న | – | దుంప రాష్ట్రము |
| 644 | రుక్త ముక్త | – | పతంగి చెట్టు |
| 645 | రుదంతి | – | అడవి శనగ చెట్టు |
| 646 | రుద్రజట | – | రుద్రజడ చెట్టు |
| 647 | రుద్రపుష్ప | – | మందార చెట్టు |
| 648 | రూపగాంధా | – | ముర్గొండ చెట్టు |
| 649 | రేచికా | – | సునాముఖి |
| 650 | రోహితక | – | మోలు మోదుగ |
| 651 | లకుచ | – | కమ్మ రేగుకాయ |
| 652 | లఘుపీలు | – | పుల్ల గోంగూర |
| 653 | లజ్జాలు | – | నిద్ర గన్నిక |
| 654 | లజ్జావతి | – | మునుగు దామర |
| 655 | లక్ష్మణ | – | లక్ష్మణపంజి |
| 656 | లాంగలీ | – | పొత్తిదుంప |
| 657 | లామజ్జిక | – | తెల్ల వట్టి వేళ్ళు |
| 658 | లాసక | – | చిరు సెనగలు |
| 659 | లక్షా | – | లక్క |
| 660 | లింగనీ | – | లింగ దొండ |
| 661 | లేఖ్య పత్ర | – | భుజపత్ర చెట్టు |
| 662 | లోనిక | – | పాయల కూర |
| 663 | లోమశీ | – | నక్కదోసకాయ |
| 664 | లోహ మారక | – | పొన్నగంటి కూర |
| 665 | వంధ్యా కర్కోటకి | – | గొడ్డు అగారక చెట్టు |
| 666 | వంశ | – | వెదురు |
| 667 | వంశ రోచన | – | తవాక్షిరి |

| వ.సం. | సంస్కృతం | – | తెలుగు |
|---|---|---|---|
| 668 | వకుళ | – | పొగడ చెట్టు |
| 669 | వచా | – | వస |
| 670 | వజ్ర కంటక | – | కత్తిమందు చెట్టు |
| 671 | వాత్రాక్షి | – | నల్లేరు |
| 672 | వట | – | మర్రి |
| 673 | వత్సనాభ | – | నాభి |
| 674 | వధూ | – | పిక్కచెట్టు |
| 675 | వనక టిల్ల | – | అడవి కాకర |
| 676 | వన కథలి | – | అడవి చెట్టు |
| 677 | వన జీరా | – | అడవి జీలకర్ర |
| 678 | వన బర్బరి | – | అడవి వాయింట |
| 679 | వనమల్లికా | – | విరజాజి పుష్పము |
| 680 | వనముగ్ధ | – | అడవి పెసలు |
| 681 | వన యిక్ష | – | అడవి చెఱుకు |
| 682 | వనశిగ్రు | – | కారు మునగ చెట్టు |
| 683 | వన హరిద్రా | – | అడవి పసుపు |
| 684 | వనామ్ర | – | తుమ్మెద మామిడి |
| 685 | వనితా | – | ప్రేఖణపు చెట్టు |
| 686 | వరుణ | – | ఉలిమిడి చెట్టు |
| 687 | వర్ధమాన | – | ఆముదపు చెట్టు |
| 689 | వలిపొదకి | – | మట్టు బచ్చలి |
| 690 | వల్లికా ప్రియ | – | బుడ్డ కాకర |
| 691 | వల్లిజ | – | మిరియాలు |
| 692 | వల్లీ వార్తక | – | తీగె వంకాయ |
| 693 | వహ్నిమూల | – | చిత్ర మూలము |
| 694 | వహ్నిశిఖ | – | కూసుంబ చెట్టు |
| 695 | వాకూచి | – | కారు గచ్చ చెట్టు |
| 696 | వాజికరీ | – | పెన్నేరు చెట్టు |
| 697 | వాట్య పుష్పిక | – | తుత్తురు బెండ |
| 698 | వాట్యాలక | – | ముత్తువ పులగం |
| 699 | వాతవైరి | – | బాదం కాయలు |
| 700 | వాతాంగిణీ | – | తెల్ల పురుగుడు |
| 701 | వారాహీ | – | నేల తాడి |
| 702 | వారి పర్ణీ | – | అంతర తామర |
| 703 | వార్తాకీ | – | నేల ములక |
| 704 | వార్షికీ | – | మల్లి చెట్టు |
| 705 | వాలు కాపర్ణ | – | పెద్దారి చెట్టు |
| 706 | వాసంతిక | – | బండి గురివింద చెట్టు |
| 707 | వాసంతీ లత | – | మాధవీ తీగె |
| 708 | వాసక | – | అడ్డసరము |
| 709 | వాస్తుక | – | చక్రకర్త కూర |
| 710 | విగంధక | – | అజామోద చెట్టు |
| 711 | విజయ | – | గంజాం |
| 712 | విడంగ | – | వాయు విడంగములు |

**(వచ్చే సంచికలో మరికొన్ని చెట్ల పేర్లు)**

**(మరిన్ని వివరాలకు, తప్పు ఒప్పులకు కొమెర అంటారావు (జాజి) గారిని సంప్రదించండి**
**ఫోన్ : 9908411700**

# వ్యవసాయ ఉత్పత్తులకు 'విలువను జోడించడం' అలవాటు చేసుకుంటున్న రైతులు

## అవసరమైన యంత్రాలను రూపొందిస్తున్న ఇన్నోవేటర్లు



- వీరరాఘవ రెడ్డి

'పల్లెసృజన' గత 10 సంవత్సరాలుగా రైతులను 'వ్యవసాయ దిగుబడులకు విలువను జోడించి' లాభాలను ఆర్జించాలని విన్నవిస్తునే ఉంది. నాడు పల్లెసృజన నాటిన విత్తన ప్రభావమో, రైతులు మార్కెట్ మాయాజాలం లో చిక్కుకుని మేల్కొనటమో తెలియదు కానీ, మొత్తానికి ఇప్పుడిప్పుడే రైతులు తమ ఉత్పత్తులను నేరుగా మార్కెట్‌కు తరళించ కుండా వాటికి విలువను జోడించడం మొదలైంది అని చెప్పుకోవచ్చు. గతంలో బియ్యం ను ప్రతి ఒక్కరూ మార్కెట్‌లోనే కొనుగోలు చేసే వారు. గ్రామాల్లో కొద్దిమంది రైతులు మాత్రమే తమ వరి ధాన్యాన్ని దంచుకొని లేదా మర ఆడించుకుని తాము పండించిన బియ్యం తాము తినేవారు. ఈ పరిస్థితి మారిందనటానికి నిదర్శనం ప్రస్తుతం వ్యవసాయ సంబంధ మరియు సమాజ సంబంధ 'వాట్స్ యాప్' గ్రూపుల్లో రైతులు తమవద్ద 'ఫలానా రకం బియ్యం' ఉన్నాయి, కావలసిన వారు సంప్రదిం చి, నాణ్యమైన, రసాయనాలు లేని బియ్యం తీసుకోవాలని తమ ప్రకటన ల ద్వారా తెలియజేస్తూ, వినియోగదారునికి నేరుగా అమ్మకం చేయ గలుగుతున్నారు. ఇది ఆహ్వానించదగ్గ శుభ పరిణామం. ఈ విధంగా సమాజానికి ఆరోగ్యాన్ని పంచే పనిలో పడ్డారు రైతులు అని చెప్పవచ్చు.

ఇలా గత 3–4 సంవత్సరాలుగా ఈ రైతు నుంచి వినియోగ దారుడిని చేరుకునే కల్తీలేని ఆహార ధాన్యం చేరుతోంది. కానీ, ఇది ఒక్క బియ్యంతోనే ఆగిపోతుంది, మిగతా ధాన్యాల విషయంలో అంతగా



మినీ రైస్‌మిల్లు

ముందుకు సాగటం లేదు అని గమనించిన పల్లెసృజన కొందరు రైతుల ను సంప్రదించి, పప్పు ధాన్యాలైన కందులు, మినుములు, పెసలు కూడా ఇలా చేయ గలిగితే బావుంటుంది అని చెప్పడం జరిగింది. అందుకు రైతులు కూడా ఈ విషయాన్ని స్వాగతించి తమ పప్పు ధాన్యాలకు విలువ ను జోడించి, వినియోగ దారుడిని చేరుకునేలా చేయ గలుగుతున్నారు.

మానవ ఆహారంలో ప్రధానమైనవి బియ్యం, పప్పు దినుసులు, కూరగాయలు. కేవలం ఈ మూడింటిని రసాయన రహితంగా పండిం చి, విలువను జోడించి, నేరుగా వినియోగ దారునికి అందించ గలిగితే చాలు 50% అనారోగ్యాల బారిన పడకుండా కాపాడ వచ్చు అని నమ్ము తోంది పల్లెసృజన. ఇలా విలువను జోడించడం వల్ల సమాజానికి రెండు విధాల లాభాలు చేకూరుతాయి. మొదటిది కల్తీ లేని ఆహార ధాన్యం లభించడం. ఇందుకు సహకరించేందుకు 'రైస్ మిల్లులు' చాలా చోట్ల ఉన్నాయి కాబట్టి వరి ధాన్యాన్ని బియ్యంగా మార్చ గలుగతున్నారు. ఇక రెండోది రైతు నుండి నేరుగా వినియోగ దారుడికి చేరటం వల్ల అటు రైతుకు, ఇటు వినియోగ దారుడికి లాభం చేకూరు తుంది. రైతుకు మార్కెట్‌లో లభించే ధరకు కొద్దిగా తక్కువగా వచ్చినా ధాన్యం అమ్మటం కన్నా ఎక్కువ లాభం చేకూరుతుంది. వినియోగ దారుడికి బియ్యం షాపులో కొనటం కన్నా, రైతు వద్ద నేరుగా తీసుకో వటం ద్వారా కొద్దిగా తక్కువధరకే లభిస్తుంది. పైగా 'రైతుకు తాము సహకారం అందిస్తున్నా మన్న తృప్తి' మిగులుతుంది.

ఈ పరంపరలో రైతులు తాము పండించిన పంటలకు విలువను జోడించేందుకు 'పల్లెసృజన' కొన్ని ఇన్నోవేషన్లను వెలుగులోకి తెచ్చింది. వాటిలో గుంటూరు జిల్లే చేబ్రోలు గ్రామానికి చెందిన వినయ భూషణ్ రెడ్డి తయారు చేసిన 'మినీ రైస్ మిల్' ఒకటి. ఈ రైస్ మిల్లును మధ్య తరగతికి చెందిన ఒక మోస్తరు రైతు కూడా ఏర్పాటు చేసుకో గలడు. ఈ మినీ రైస్ మిల్ ద్వారా కేవలం వరి ధాన్యాన్ని బియ్యంగా మార్చడవే కాదు, కొర్ర జాతికి చెందిన తృణ ధాన్యాలైన కొర్ర, అండుకొర్ర, సాములు, బరిగలు, ఊదలను కూడా ఇదే యంత్రంతో బియ్యంగా మార్చుకోవచ్చు. అంతే కాక గోధుమల పైన వున్న పొట్టును కూడా తీసుకోవచ్చు. ఒక గ్రామంలో దీన్ని ఏర్పాటు చేసుకుంటే ఆ చుట్టు ముట్టు ఉన్న గ్రామాల రైతులు కూడా తమ ధాన్యాన్ని బియ్యంగా మార్చుకుని తమ గ్రామంలో విక్రయించుకుని, మిగిలిన బియ్యాన్ని సమీప పట్టణం లోని టోకు వర్తకులకు విక్రయించినట్లయితే ధాన్యం

మార్కెట్‌లో అమ్ముకోవటం వల్ల వచ్చే దానికన్నా ఎక్కువ ఆదాయాన్ని పొందవచ్చు. దీనివల్ల రైతులకు ఖర్చు ఏమీ ఉండదు. ఎందుకంటే బియ్యం పట్టే వ్యాపారి 'మాకు పొట్టు (తవుడు) అవసరం లేదు' అంటే ఉచితంగానే పట్టి ఇస్తాడు. ఒకవేళ పశువులు వున్న రైతులు తవుడు కూడా మాకే కావాలి అంటే అప్పుడు కొద్ది మొత్తంలో సొమ్ము వసూలు చేస్తారు. ఇది పెద్ద ఖర్చుతో కూడుకున్న పనేమీ కాదు.

ఇక రెండవ ప్రధానమైన పంట పప్పు ధాన్యాలు. కందులు, మినుములు, పెసలు లాంటి వాటిని రైతులు చాలా తక్కువ మంది పప్పుగా మార్చి విక్రయించి మంచి లాభాలు ఆర్జిస్తున్నారు. ముడి పప్పు ధాన్యాలను పప్పుగా మార్చేందుకు కూడా చిన్న చిన్న యంత్రాలు అందుబాటులోకి వచ్చాయి. ప్రకాశం జిల్లాకు చెందిన పిన్నెల్లి గ్రామవాసి, పెద్ద వీరయ్య అనే రైతు రెండు చిన్న పప్పు మిల్లులను తయారు చేశాడు. ఒకటి మినుములను పప్పుగా పొట్టు లేకుండా చేసి ఇచ్చేది అయితే రెండవది కందులను పొట్టు లేకుండా పప్పుగా మార్చే యంత్రం. కందులను పొట్టు లేకుండా పప్పుగా మార్చటం కోసం మిల్లులోకి పప్పు వెళ్ళేటపుడే అవి కొద్దిగా వేడి చేయటం వల్ల పప్పు చాలా నాణ్యంగా బయటకు వస్తుంది. ఈ కందులను వేడి చేయటానికి ఇతను ఒక గ్యాస్ సిలిండర్ ద్వారా కందులు మిల్లులోకి వెళ్ళేటపుడు అవి కొద్దిగా వేడి కావటం వల్ల కందుల నుండి పప్పు పూర్తిగా విడిపోయి, నాణ్యమైన కందిపప్పు బయటకు వస్తుంది. ఇది కంది పప్పును తయారు చేసే ఒక విధానం.

పూర్వం రైతులంతా తాము పండించిన కందులను ఒకరోజు రాత్రంతా నానబెట్టి ఉదయం వాటిని నీటి తొట్టి నుండి బయటకు తీసి బాగా ఎండబెట్టిన తర్వాత ఇసుర్రాయితో విసురుకునే వారు. ప్రస్తుతం కూడా ఈ నానబెట్టి పప్పు చేసుకునే పద్ధతి కొందరు రైతులు ఉపయోగిస్తున్నారు. కానీ, విసుర్రాయితో కాకుండా నానబెట్టి ఎండిన కందులను గ్రామంలోని పిండి మిల్లు వద్దకు వెళ్ళి మిల్లు ద్వారా పప్పు తయారు చేసుకుంటున్నారు.

మరి కొందరు రైతులు వంద కిలోల కందులకు దాదాపు 200 మి.లీ. వంట నూనెను కలిపి ఆ కందులను రెండు మూడు రోజుల పాటు ఒక గోతాములో పెట్టి మగ్గిన తర్వాత మిల్లును ఆడించి పప్పుగా మార్చుకుంటున్నారు. ఈ పద్ధతి వల్ల పప్పు దాదాపు 80–90 శాతం ఎటువంటి పొట్టు లేకుండా నాణ్యమైన కందిపప్పు లభిస్తోంది. (నానబెట్టిన కందుల ద్వారా వచ్చిన కంది పప్పు, వంటనూనె కలపటం ద్వారా వచ్చిన కంది పప్పులోని తేడాను చిత్రంలో గమనించండి).

కానీ ఈ మూడు రకాల పద్ధతుల్లో కందులను విసుర్రాయి ద్వారా విసురుకోవటమ ఉత్తమమైన మార్గం. ఎందుకంటో అలా చేయటం వల్ల కందులలోని పోషకాలు ఏవీ పోడవకుడా మంచి నాణ్యమైన







కందిపప్పు లభిస్తుంది. కానీ ప్రస్తుత కాలంలో విసుర్రాయి విసురుకునే వ్యక్తులే కరువైపోయారు. కానీ గ్రామాల్లో విసుర్రాళ్ళు విరివిగా ఉన్నాయి అయినా వాటిని ఉపయోగించుకుని విసురుకునే ఓపిక, శ్రమ లేకుండా పోయింది నేటి తరానికి. ఈ సమస్యను కూడా పరిష్కరించాడు ఉమ్మడి నల్గొండ జిల్లా, పోచంపల్లి సమీపంలోని 'ముక్తాపురం' గ్రామానికి చెందిన "గోదాసు నర్సింహ" ఇసుర్రాయికి ఎటువంటి మార్పులు చేర్పులు చెయ్యకుడా, దాన్ని తిప్పటానికి ఒక మోటారును ఏర్పాటు చేశాడు. కేవలం ఒక మనిషి విసుర్రాయిలోకి ధాన్యాన్ని చేతితో చిన్నగా అందిస్తూ ఉంటే చాలు ఇసుర్రాయి మోటారు ఆధారంగా తిరగి కావలసిన పప్పు, నూక తయారు చేసుకోవచ్చు. ఎక్కువ మొత్తంలో విసురుకోవాలి అనుకున్న వారి కోసం అదే విసుర్రాయి లోకి ధాన్యం పొయ్యాల్సిన అవసరం లేకుండా దానంత అదే వెళ్ళేలా కూడా ఏర్పాటు చేశాడు. అంటే ఇది ఒక మిల్లులాగా ఉంటుందే కానీ, సాంప్రదాయమైన విసుర్రాయితో విసిరిన పప్పు మనకు లభిస్తుంది.

ఈ ఇన్నోవేషన్లను వినియోగించుకుని మియ్యం, పప్పు ధాన్యాలను సమాజానికి అందించినట్లయితే రైతుకు తక్కువ శ్రమతో అదనపు ఆదాయం లభిస్తుంది. అంటే ప్రస్తుతం వరి ధాన్యానికి మార్కెట్‌లో రేటు లేకుండా పోయింది అని రైతులు గగ్గోలు పెడుతున్నారు. కానీ, మార్కెట్లో బియ్యం ధర మాత్రం ఏమాత్రం తగ్గలేదు. అలాగే కందులు మార్కెట్‌లో క్వింటాలుకు 6 నుండి 7 వేలు మాత్రమే ధర లభిస్తోంది. కానీ కంది పప్పు మాత్రం 160 నుండి 200 దాకా కొనవలసి వస్తోంది. అంటే గరిష్టంగా వేసుకున్నా 7వేలు లభించే చోట కాస్త చిన్నపాటి కష్టం చేయగలిగితే క్వింటాలుకు 15 నుండి 18 వేల ధర లభిస్తుంది అన్నమాట. ఇందులో మరో విషయం ఏమిటంటే ఇటు రైతుకు లాభం జరగటంతో పాటు, అటు వినియోగ దారుడికి కూడా తక్కువ ధరకే నాణ్యమైన, కల్తీ లేని ఆహార ధాన్యాలు లభించినట్లవుతుంది.

సమాజం ఆరోగ్యాన్ని కాపాడటం ఒక్క రైతుకే సాధ్యమని 'పల్లెసృజన' అభిప్రాయం. కాబట్టి రైతులందరూ తమ ధాన్యాన్ని ముడి సరుకుగా మార్కెట్‌ల విక్రయించి నష్టపోకుండా వాటికి విలువను జోడించి అధిక లాభాలు ఆర్జించాలని కోరుకుంటోంది 'పల్లెసృజన'. ●

ఇన్నోవేటర్లు : వినయ్ భూషణ్ రెడ్డి, ఫోన్ : 77802 67570,

గోదాసు నర్సింహ, ఫోన్ : 83318 86398

వివరాలకు సంప్రదించండి : వీరరాఘవ రెడ్డి, ఫోన్ : 81257 99904.




# స్కూలు పిల్లలను ప్రభావితం చేసిన 'మల్లేశం' సినిమా

శీలం చైతన్య బాలాజీ రెడ్డి.

సిపియస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మధిర, ఖమ్మం జిల్లా, తెలంగాణలో సత్యనారాయణ రెడ్డి గారి కుమారుడు 7వ తరగతి చదువుతున్న శీలం చైతన్య బాలాజీ రెడ్డి అనే అబ్బాయికి వాళ్ళ తెలుగు ఉపాధ్యాయుడు పిల్లలు అందరికీ ఒక మంచి కథ రాసుకుని రండి అని చెప్పారట. అందుకుగాను చైతన్య బాలాజీ రెడ్డి మన ఇన్నోవేటర్ చింతకింది మల్లేశం కథను ఎంచుకుని ఆ కథను వ్రాసి ఇవ్వగా ఆ ఉపాధ్యాయుడు చైతన్య వ్రాసిన కథకు 'వెరీ గుడ్' అని అభినందిస్తూ, తరగతి లోని విద్యార్థులందరికీ ఈ కథను గురించి చెప్పమని ప్రోత్సహించడం జరిగింది. అలా ఒక సినిమా కథ కూడా విద్యార్థులలో జ్ఞానార్జన చేసే విధంగా ప్రోత్సహించడం ఎంతో ముదావహం. ఆ విద్యార్థి వ్రాసిన కథను ఇక్కడ ప్రచురిస్తున్నాము. **-ఎడిటర్.**

'పద్మశ్రీ' పురస్కార గ్రహీత చింతకింది మల్లేశం, పోచంపల్లి చీరలకు నూలును చుట్టే దుర్భరమైన ప్రక్రియను ఆటోమేట్ చేసే 'లక్ష్మీ ఆసు యంత్రం' కనిపెట్టినందుకు ప్రసిద్ధి చెందారు. ఈ ఆవిష్కరణ నేత కార్మికులపై సమయం మరియు శారీరక ఒత్తిడిని గణనీయంగా తగ్గించింది. ముఖ్యంగా యంత్రానికి ఈ పేరు పెట్టడానికి ప్రేరణగా నిలిచిన అతని తల్లి 'లక్ష్మి' ఈ యంత్రాన్ని సృష్టించడానికి సవాళ్లను అధిగమించిన మల్లేశం కథను 'మల్లేశం' అనే బయోపిక్‌లో కూడా జరుపుకున్నారు.



అతని జీవితం మరియు పని గురించి మరింత వివరంగా...

**తొలినాళ్ళ జీవితం మరియు ప్రేరణ :**

మల్లేశం తెలంగాణ లోని నల్గొండ జిల్లాలోని షారాజీపేటలో ఒక నేత కుటుంబంలో జన్మించాడు. చీరల తయారీలో చాలా సమయం తీసుకునే మరియు బాధాకరమైన 'ఆసు' ప్రక్రియతో తన తల్లి ఎదుర్కొన్న ఇబ్బందులను అతను చూశాడు. ఇది అతనికి ఒక పరిష్కారం కనుగొనాలనేలా ప్రేరేపించింది.

**లక్ష్మీ ఆసు యంత్రం :**

లక్ష్మి ఆసు యంత్రం రంగు వేయడానికి మరియు నేయడానికి ముందు నూలును ఒక ఫ్రేమ్‌పైకి చుట్టడాన్ని ఆటోమేట్ చేస్తుంది. ఇది ఈ ప్రక్రియకు అవసరమైన సమయాన్ని దాదాపు ఆరు గంటల నుండి 90 నిమిషాలకు నాటకీయంగా తగ్గించింది.

**సవాళ్ళు మరియు ప్రభావం :**

పరిమితమైన అధికారిక విద్యను కలిగి వున్న మల్లేశం యంత్రాన్ని అభివృద్ధి చేయడంలో అనేక అడ్డంకులను ఎదుర్కొన్నాడు. చివరకు ఒక పని నమూనా రూపొందించడానికి ముందు అతను ఏడు సంవత్సరాలు నిరుత్సాహం మరియు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొని పట్టుదలతో ఉన్నాడు.

**గుర్తింపు మరియు ప్రభావం :**

మల్లేశం ఆవిష్కరణకు గుర్తింపు లభించింది మరియు అతను 2017లో 'పద్మశ్రీ' పురస్కారం అందుకున్నాడు. ఈ యంత్రం నేత కార్మికులపై భారాన్ని తగ్గించడమే కాక, కుటుంబాలు పిల్లల శ్రమపై మాత్రమే ఆధారపడకుండా తమను తాము నిలబెట్టుకో గలిగాయి కాబట్టి పాఠశాల మానేయడం కూడా తగ్గింది.

**బయోపిక్ :**

'ప్రియదర్శి పులికొండ' నటించిన తెలుగు చిత్రం "మల్లేశం" 2019లో విడుదల అయింది. మల్లేశం జీవితాన్ని మరియు అతని ఆవిష్కరణ ప్రయాణాన్ని చిత్రీకరించ బడింది.

**– శీలం చైతన్య బాలాజీ రెడ్డి,** 7వ తరగతి.



### ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ సలహాదారుగా 'పల్లెసృజన' ద్వారా వెలుగులోకి వచ్చిన కొమెర అంకారావు (జాజి)

# అడవి బిడ్డకు అసాధారణ అధికారం

- వీరరాఘవ రెడ్డి



2020లో కొమెర అంకారావు (జాజి) 'పల్లెసృజన' లోని పై వ్యాసం ద్వారా సమాజానికి పరిచయం అయ్యాడు. ఆ వ్యాసం అతనిలో ఆనందాన్ని నింపడమే కాక, నాటినుండి అతనికి అడవే తన సర్వస్వంగా మారేలా చేసిందని తెలియజేయుటకు సంతోషిస్తోంది పల్లెసృజన. నాడు పల్లెసృజనలో మొదలైన ఇతని ప్రస్థానం ఇప్పటికీ కొనసాగుతునే ఉంది. ఇప్పటికీ తాను నేర్చుకున్న, ప్రకృతి తనకిచ్చిన వరాలను సమాజానికి అందిస్తునే ఉన్నాడు.

చిన్న వయసులోనే తన జీవితాన్ని అడవికి అంకితం చేసిన కొమెర జాజి పనితనాన్ని గుర్తించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కొమెర అంకారావును 'అడవులు – పర్యావరణం' శాఖ "ప్రభుత్వ సలహాదారు" గా నియమించి అతనికి సమున్నత స్థానం కల్పించి తన ఔన్నత్యాన్ని చాటుకుంది.



ఇప్పటి వరకు అంకారావు తానొక్కడే ఉదయం లేచినప్పటి నుండి ప్రకృతి, పర్యావరణం ధ్యాసతోనే అడవికి వెళ్ళటం, అడవిలో ఆకతాయిలు తమ ఆనందం కోసం పార్టీలు చేసుకుని అక్కడే ప్లాస్టిక్ కవర్లు, మద్యం సీసాలను పారవేయటం, కొందరు సీసాలను పగల గొట్టడం భరించలేక పోయాడు. ఇవి ఇలాగే ఉంటే అడవిలోని జంతువులకు ఎంతో నష్టం వాటిల్లుతుందని గ్రహించాడు. ఇంటినుండి బయలు దేరేటపుడు ఒక సంచిని భుజాన వెసుకుని వెళ్ళి, వారు పారవేసిన ప్లాస్టిక్ కవర్లు, సీసాలను ఏరి, సంచిలో వేసుకుని ఊర్లోకి వచ్చి, అవి ఏరుకుని జీవనం సాగించే వాళ్ళకు వాటిని అందజేయటం ఇతని దినచర్యగా మారిపోయింది.

అంతటితో ఆగకుండా, ఎండాకాలం వచ్చిందంటే కొన్ని చెట్లు ఎండిపోతున్నాయని గ్రహించి, వాటికి ఎంతో దూరాన వున్న నీటిని కొండలు, గుట్టలు దిగి వెళ్ళి ఒక డ్రమ్ములో నీటిని తీసుకు వచ్చి వాటికి నీళ్ళు పోయటం, ఎండాకాలం ఎక్కడైనా అడవులు అగ్నికి గురవుతుంటే తన ప్రాణాలకు తెగించి వాటిని ఆర్పివేయటం చేస్తూనే ఉన్నాడు. అయినా ఇంకా ఏదో చెయ్యాలన్న తపనతో గత రెండు సంవత్సరాలుగా 'కోటి మొక్కలు నాటడం' అన్న నినాదంతో గ్రామాల్లోని పాఠశాలలకు, కళాశాలలకు వెళ్ళి విద్యార్థులకు ప్రకృతిని గురించి పాఠాలు చెబుతూ, అధ్యాపకుల ద్వారా వారి సహకారంతో 'కోటి మొక్కలు' నాటే కార్యక్రమం ప్రతి సంవత్సరం చేపట్టాడు. ఈ జూన్ 15 నుంచి తనకు వచ్చిన పేరుతో గర్వపడకుండా, అన్ని రకాల పాఠశాలలు, కళాశాలలు, సమాజ సేవకులు, ప్రభుత్వ శాఖలను కూడగట్టుకుని "ఐదుకోట్ల మొక్కలు" నాటే కార్యక్రమానికి నాంది పలికాడు.

తాను నమ్మిన ప్రకృతి కోసం, అడవుల పరిరక్షణే ధ్యేయంగా ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన ఇతనికి ఇప్పటికే 'డాక్టరేట్' బిరుదుతో పాటు, రాష్ట్రీయ, జాతీయ, అంతర్జాతీయ సంస్థలు ఇతన్ని సత్కరించటంతో పాటు, సమాజం కూడా ఇతని పనితనాన్ని ఫేస్‌బుక్ లాంటి సామాజిక మాధ్యమాలద్వారా ఎంతో పేరు ప్రఖ్యాతులు గడించిన కొమెర అంకారావును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం "ప్రభుత్వ సలహాదారుడు" గా నియమించడం పట్ల 'పల్లెసృజన కుటుంబం' తన సంతోషాన్ని తెలియజేస్తూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి తమ కృతజ్ఞతలు తెలియజేసుకుంటోంది. ఇప్పటి నుండి ఒంటరిగా కాకుండా ప్రభుత్వ అధికారిగా ప్రకృతి మాతకు మరింత సేవలు అందించాలని కొమెర అంకారావును కోరుకుంటోంది 'పల్లెసృజన.


# పల్లె జ్ఞానం

- 'హనీబీ' ఆంగ్ల సంచిక సౌజన్యంతో...
స్వేచ్ఛానువాదం : జమ్మలమడక శశిమోహన్

**పశువులకు తగిలిన గాయాలు మాన్పడానికి :**

పొలంలో దున్నేటపుడు, అడవులలో తిరిగేటపుడు ఇతరత్రా కారణాలతో పశువులకు గాయాలు కావడం సర్వసాధారణం. సరియైన సమయంలో సరైన చికిత్స చేయకపోతే అవి కురుపులుగా మారి, ప్రమాద స్థాయికి చేరే అవకాశముంది. పశువుకి కూడా చాలా బాధగా ఉంటుంది. దీనికి రకరకాల మందులు వాడినా తమిళనాడు తిరుచ్చి ప్రాంతానికి చెందిన 'పైరై కొక్కలన్ వెలంకపట్టయ్' అనే రైతు ఒక సులభమైన చిట్కా వాడుతుంటారు.

పశువులకు గాయమైనపుడు అడను 'బొక్కెన ఆకు' గుప్పెడు తీసుకొని మెత్తగా నూరి ఆ ముద్దను గాయం పైన వేసి కట్టు కట్టాలి. ఇలా రోజుకు ఒకసారి చొప్పున మూడు రోజులపాటు చేస్తే గాయం నయం అవుతుంది అంటారీయన.





**పశువులలో కాలు వాపులు తగ్గటానికి :**

పశువులకు నడకలో కాలు బెణికినప్పుడు వాపు వచ్చే అవకాశం ఉంటుంది. అప్పుడు పశువు నడవలేక బాధ పడుతుంటుంది. ఆ వాపు త్వరగా తగ్గటానికి తమిళనాడుకు చెందిన రైతులు ఒక చిట్కా ఉపయోగిస్తుంటారు.

వారు 'లేత జముడు' ఆకులను తీసుకుని, వాటి ఈనెలను తీసివేసి, అందులో కొద్దిగా వాము కలిపి ముద్దగా నూరి, ఆ మిశ్రమాన్ని 50 మి.లీ వేపనూనెలో మరిగించి, చల్లారిన తర్వాత పశువుకువాపు ఉన్న చోట కాలికి కట్టుగా కడితే వాపు త్వరగా తగ్గుతుండటంతో ఈ పద్ధతిని విరివిగా ఉపయోగిస్తుంటారు.

రసం పీల్చే పురుగులు, చీడల నివారయకు సేంద్రియ మందు :

ఎక్కువగా కూరగాయల మొక్కలు మరియు ఇతర పంటలపై రసం పీల్చే పురుగు సోకిందంటే దిగుబడి గణనీయంగా తగ్గే అవకాశం ఉంటుంది. ఈ సమస్యకు సరైన సమయంలో నియంత్రణ మార్గాలను ఉపయోగించడం ఎంతో అవసరం. గుజరాత్ రాష్ట్రానికి చెందిన చోటా ఉదేపూర్ లోని 'రవిదాస్ భాయ్ రాందాస్ భాయ్ రత్వా' అనే రైతు ఒక సేంద్రియ పద్ధతిలో తయారు చేసుకున్న మిశ్రమాన్ని వాడుతూ ఉంటాడు. దీనికతను 5 కిలోల వేప ఆకులు, 2 కిలోల జిల్లేడు ఆకులు, మొగ్గలు, పూలను సేకరించి, వాటికి ఒక కిలో 'చెంగ నార', ఒక కిలో తక్కడి ఆకు, ఒక కిలో అడ్డసరం ఆకులు, ఒక కిలో మెంతులు పొడిచేసి కలిపి 25 లీటర్ల గోమూత్రంలో వేసి 15 రోజుల పాటు గాలి చొరబడకుండా మూత బిగించిన డ్రమ్ములో వేసి మురగబెడతాడు. తర్వాత దీన్ని వడకట్టి, 15 రోజులు పాతబడిన పులిసిన మజ్జిగలో కలిపిన తర్వాత 14 లీటర్ల నీటిలో ఒక లీటరు ఈ మిశ్రమాన్ని కలిపి 6 రోజులకు ఒకసారి చొప్పున రెండు లేదా మడుసార్లు పంటలపై పిచికారి చేస్తాడు. ఇలా చేయటం వల్ల రసం పీల్చే పురుగులు, ఇతర చీడ పీడలు కూడా వదులుతాయి అంటారీయన.

**పశువుల పేగులలో నులిపురుగుల నివారణకు చికిత్స :**

పశువులలో ముఖ్యంగా దూడలలో నులి పురుగుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ఇలాంటప్పుడు పశువులు, దూడలు ఎక్కువగా పారుకుంటూ ఉంటాయి. ఈ నులిపురుగుల నివారణకు గుజరాత్‌కు చెందిన 'కమలాబాయ్ ఉస్నీస్ జాలా' అనే మహిళా రైతు ఒక చికిత్సను ఉపయోగిస్తూ ఉంటుంది. ఆమె 200 గ్రా. గరిక గడ్డిని తీసుకుని మెత్తగా నూరి, నీటితో కలిపి ఆ ద్రావకాన్ని రోజుకి రెండుసార్లు చొప్పున 3 రోజుల పాటు పశువుకు తాపిస్తుంది. దీంతో నులి పురుగులు నివారించ బడతాయి అంటుందామె.

దీనికి మరో పద్ధతిని కూడా ఆమె ఉపయోగిస్తూ ఉంటుంది.



'తెల్ల దురదగొండి' కాయలను తీసుకని మెత్తగా నూరి, పులిసిన మజ్జిగలో కలిపి పశువుచేత తాగిపిస్తుంది. ఈ పద్ధతి కూడా సమర్థ వంతంగా పని చేస్తుంది అంటుందీమె.

**పశువులలో కీళ్ళ నొప్పులకు వైద్యం:**

పశువులు కీళ్ళ నొప్పులతో బాధ పడుతున్నపుడు కీళ్ళలో విపరీతమైన నొప్పి వచ్చి పశువు నిలబడలేక ఎక్కువగా పడుకోవాలని చూస్తుంది. గుజరాత్ రాష్ట్రం లోని బోతడ్ జిల్లా, రాజ్‌కిప్లా తాలూకా, నవా గ్రామానికి చెందిన 'గజా భాయ్ కరణ్ భాయ్ సప్రాఖేర్' అనే రైతు ఒక గృహ వైద్య చిట్కాను వాడి, పశువులలో ఈ సమస్యకి స్వాంతన కలిగిస్తుంటాడు.

అతను ఒక కిలో తుమ్మచెట్టు ఆకులను తీసుకుని వాటిని మెత్తగా నూరి, అందులో చిటికెడు ఉప్పు కలిపి, ఆ మిశ్రమాన్ని నువ్వుల నూనెలో వేసి మరిగిస్తాడు. మిశ్రమం గోరువెచ్చగా ఉన్నపుడు ఈ నూనెను తీసుకుని వ్యాంగ్రస్తమైన కీళ్ళపై పూసి, మెత్తటి బట్టతో కట్టు కట్టేస్తాడు. ఇలా ప్రతి రెండు రోజులకి ఒకసారి 3–4 సార్లు చొప్పున చేస్తే పశువుకు కీళ్ళనొప్పి తగ్గి మామూలుగా నడుస్తాయి.

**పత్తిలో గులాబి రంగు పురుగు నివారణకు:**

ప్రతి పంటలో గులాబి రంగు పురుగు ఆశిస్తే అవి కాయలలో తమ స్థావరాన్ని ఏర్పాటు చేసుకుని ఉంటాయి కనుక ఆ కాయ ప్రత్తి బాగా పగలదు. విత్తనాలను ఈ పురుగు తినేస్తుంది కనుక ప్రత్తి తూకం రాదు, నాణ్యత కూడా ఉంటదు. దీని నివారణకు గుజరాత్‌కు చెందిన 'నాబ్జీభాయ్ దెత్రోజా' అనే రైతు సేంద్రియ పురుగు మందును కనుగొన్నాడు.

ఇతను దీని నివారణకు గోమూత్రం, వేపకాయలు, కుంకుడు కాయలను ఉపయోగిస్తాడు. ఈ మిశ్రమం తయారు చేయడానికి అతను 5 కిలోల ఎండిన వేప కాయలను పొడిగా చేసి, అందులో 500 గ్రా. కుంకుడు కాయల పొడిని కలిపి ఈ మిశ్రమానికి 10 లీటర్ల గో మూత్రం జోడించి, ఆరు రోజుల పాటు మురగబెట్టిన తర్వాత దీన్ని వడగట్టి 250 మి.లీ. మిశ్రమాన్ని 15 లీటర్ల నీటిలో కలిపి ప్రత్తి పంటపై ఉదయం లేదా సాయంత్రం పూట పిచికారి చేయాలి. ఇదే మిశ్రమాన్ని పంటపై కూడా వాడి మంచి ఫలితాలను పొందాను అంటాడు నాగ్జీభాయ్.

**ఎద్దుల మెడపై గాయాల నివారణకు వైద్యం:**

ఎద్దుల మెడపై కాడి పెట్టేటపుడు చేసే పొరపాట్ల వల్ల ఎద్దు మెడపై గాయాలు కావటం జరుగుతూ ఉంటుంది. కొందరు రైతులు గాయమైన మెడపై కూడా కాడిని పెట్టి వాటితో సేద్యం పనులు చేయిస్తూ ఉంటారు. అది పశువుకు ఎంతో బాధను కలిగిస్తుంది. ఈ సమస్య నివారణకు ముందుగా 'బాచుభాయ్ నాన్‌జీ భాయ్ సోలంకి' అనే గుజరాత్ కు చెందిన రైతు ఒక చిట్కా వాడి వైద్యం చేస్తూ ఉంటాడు. అతను పశువు వేసిన జొల్లును తీసుకుని ఆ గాయంపై పూస్తాడు. లేదా కోకం పండ్లను ఆరింటిని తీసుకుని, మెత్తగా దంచి, వాటిని సగం కప్పు నువ్వుల నూనెలో వేసి మరిగిస్తాడు. చల్లారిన తర్వాత వడకట్టి ఆ నూనెను పశువు గాయంపై రోజుకు రెండు మూడుసార్లు పట్టిస్తే మంచి గుణం కనిపిస్తుంది అంటాడు.





ఎటువంటి సహకారం పొందకుండా చేసిన పునాది సాంకేతిక ఇన్నోవేషన్‌లు మరియు అత్యుత్తమ సాంప్రదాయ జ్ఞానంలో

# 15 వ జాతీయ ద్వైవార్షిక పోటీలు

## మీవద్ద ఏదైనా తక్కువ ఖర్చుతో పర్యావరణానికి హాని చెయ్యని స్థిరమైన, మేలైన జీవితాలనిచ్చే ఆలోచన / ఇన్నోవేషన్ ఉన్నదా?

- వ్యవసాయం
- ఇంజనీరింగ్
- శక్తి (ఇంధనం)
- ఆరోగ్యం
- రోజువారి పనుల సహాయకారి
- పశువులు
- రవాణా
- మరేదైనా రంగంలో శ్రమను తగ్గించి, ఉపాధి అవకాశాలను పెంచి, తద్వారా స్థిరమైన ప్రభావం చూపగలిగేవి

**ఎవరికీ ఆహ్వానం?**

సాంకేతిక ఇన్నోవేషన్‌లకి
సృజనాత్మక ఆలోచనలు
అత్యుత్తమమైన సాంప్రదాయ జ్ఞానం
(ఎవరి సహాయం లేకుండా స్వంతంగా చేసి, కొత్తగా ఉండి, శాస్త్రీయంగా నలుగురికీ పనికి వచ్చేలా ఉండాలి)

ఎంపికైన ఇన్నోవేషన్‌లకి అభివృద్ధి చేసుకునేందుకు సహాయం అందజేయ బడుతుంది.

ఎవరు పాల్గొన వచ్చును?
పూర్తి వివరాలు తెలుసుకోవడానికి
ఈ క్రింది వెబ్‌సైట్ ను సంప్రదించండి
https // nif.org.in/biannual_campaign

అర్హత ఉన్న వ్యక్తులు, గుంపులు
ఎన్నైనా దరఖాస్తులు (పరిమితి లేకుండా)
ఈ క్రింది చిరునామాకు పంపవచ్చు.

దరఖాస్తులు ఏడాది పొడవునా మార్చి 31, 2027 వరకు అంగీకరించబడును

మీ ఆవిష్కరణలను పంపవలసిన చిరునామా :

**National Innovation Foundation - India,**
C/o Gram Bharati, Amrapur, Gandhi Nagar-Mahudi Road,
Gandhi Nagar, Gujarat-382 721.
Email: campaign@nifindia.org, Website: www.nif.org.in

राष्ट्रीय नवप्रवर्तन प्रतिष्ठान - भारत
National Innovation Foundation - India
An Autonomous Institute of Department of Science & Technology
Ministry of Science and Technology, Government of India

Follow us on

https://nif.org.in campaign@nifindia.org

# ఎన్.ఐ.ఎఫ్. వారి ఫెస్టివల్ ఆఫ్ ఇన్నోవేషన్ & ఎంటర్‌ప్రెన్యూయర్‌షిప్ (ఫైన్ - 2023) పురస్కారాలు




– 'హనీబీ' ఆంగ్ల సంచిక సౌజన్యంతో

స్వేచ్ఛానువాదం : జమ్మలమడక శశిమోహన్

ఎన్.ఐ.ఎఫ్. వారి జాతీయ ద్వైవార్షిక పునాది స్థాయి ఇన్నోవేషన్లు మరియు సాంప్రదాయ జ్ఞాన పోటీలలో విజేతలకు భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపతి ముర్ము, న్యూ ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏప్రిల్ 10 నుండి 13, 2023 వరకు రాష్ట్రపతి భవన్ లోనే జరిగిన "ఫెస్టివల్ ఆఫ్ ఇన్నోవేషన్ & ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (ఫైన్ – 2023)" ప్రదర్శన నిర్వహించడం జరిగింది. అందులో బహుమతులు పొందిన అనేక మంది ఇన్నోవేటర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. బహుమతులు పొందిన కొందరి వివరాలను ఈ క్రింద పొందుపరుస్తున్నాము.

## నీళ్ళు దిగటానికి తూము కలిగిన టార్పాలిన్ షెడ్:

రాష్ట్రస్థాయి పురస్కారం

**మహమ్మద్ హమీదుద్దీన్** (78),

కలకత్తా, పశ్చిమ బెంగాల్.





పల్లెల్లో కానీ, పట్టణాల్లో కానీ షాపుల ముందు టార్పాలిన్‌తో షెడ్లు వేసుకోవటం చూస్తూ ఉంటాం. కానీ వాన పడ్డప్పుడు షెడ్డుపైన నీరు చేరి బరువెక్కి షెడ్డు కూలిపోవటం జరుగుతుంటుంది. లేదా కర్రతో పొడిచి షెడ్డుపైన చేరిన నీటిని పక్కగా క్రిందకు తోసి వెయ్యటం చేయాల్సి ఉంటుంది. పక్కనున్న వారు అభ్యంతరం చెపుతుంటారు.

దీనికి పరిష్కారంగా హమీదుద్దీన్ తన దూకాణం ముందు ఏర్పరచుకొన్న టార్పాలిన్ షెడ్డు పైన వాన నీరు నిలువ కాకుండా లేదా నిండిన నీటి బరువుకు షెడ్డు కూలిపోకుండా ఉండేలా నీరు పోవటానికి ఒక గొట్టాన్ని (మోరీ) లాంటి దానిని ఏర్పాటు చేశాడు. షెడ్డుపైన నిలిచిన నీరు ఆ తూము గుండా ఎక్కడికి కావాలంటే అక్కడికి ఎవరిమీద పడకుండా మళ్ళించవచ్చు. దీనివలన షెడ్డు పైన వాననీరు పక్కకి జారకుండా, గొట్టం ద్వారా వీలున్న చోటికి మరల్చుకోవచ్చు.

దీని ఉపయోగం చూసిన చాలామంది తోటి వర్తకులు ఇతని వద్దనుంచి సుమారు 6,000 టెంట్‌లు కొనుగోలు చేశారు. ఎవరికి ఏ విధమైన కొలతలతో కావాలంటే ఆ విధంగా తయారు చేసి ఇవ్వటం ఇతని ప్రత్యేకత. అమ్మకాలు కూడా చాలా బాగా జరుగుతున్నాయట.

తాను ప్రస్తుతం కలకత్తా ప్రాంతంలో అమ్మగలుగుతున్నాననీ, ఈ వయస్సులో పని చెయ్యటం కష్టంగా ఉందనీ, ఈ అవార్డుతో తన షెడ్డుకి ఇంకా ప్రాచుర్యం కలిగితే చాలామందికి కలకత్తా బైట కూడా విక్రయిస్తాననీ, దానికి తన ఇద్దరు కొడుకులు సహాయం చేస్తారనీ చెప్పాడు. తనది సంచులు కుట్టే వ్యాపారమే కనక, ఏ విధమైన ఇబ్బంది లేదని చెప్పాడు హమీదుద్దీన్.

తన చిన్న ఆలోచనతో చాలామంది దుకాణ యజమానుల సమస్యకు పరిష్కారం చూపించిన హమీదుద్దీన్‌కి ఎన్ఐఎఫ్ వారు ఢిల్లీలో

నిర్వహించిన తమ 11వ ద్వైవార్షిక ఇన్నోవేషన్ మరియు సాంప్రదాయ జ్ఞాన పోటీలలో 2023వ సం. రాష్ట్ర స్థాయి పురస్కారాన్ని ఇచ్చి సత్కరించారు.

## పొన్నచెట్టు కాయల నుండి గింజలు తీసే యత్రం:

రాష్ట్రస్థాయి పురస్కారం

**రాజేష్ సాహూ** (31),

పూరీ, ఒడిస్సా.



భారత దేశ తూర్పు తీరంలో బెంగాల్ నుండి తమిళనాడు వరకు ఎక్కువగా కనిపించే చెట్లు పొన్నచెట్లు. వీటిని 'పొన్నాగ' అని కూడా అంటారు. వీటి కాయల లోని గింజల నుండి తీసే నూనెను ఆరోగ్యానికి, అందానికి వాడే ఔషధాలలో ఉపయోగిస్తూ ఉంటారు. చెట్టును, కాయ బెరడును వంట చెరుకుగా వాడుతుంటారు. పొన్నచెట్టు కాయలు చితక్కొట్టి బెరడు తీయటం చాలా శ్రమతో కూడుకున్న పని. చాలామంది పనివాళ్ళు కావలసి వస్తారు.

ఒడిస్సాలో పూరీ పట్టణానికి చెందిన రాజేష్ వ్యవసాయం చేస్తూనే కొంత మెకానిక్ పని నేర్చుకొన్నాడు. వ్యవసాయ పనులు లేనప్పుడు తాను ఈ మెకానిక పనులు, రిపేర్లు చేసుకుంటుంటే తనకు అదనపు ఆదాయం వస్తుందంటాడు. ఈ పొన్నాగ కాయలను పగలగొట్టి గింజలను తియ్యటానికి తోటి రైతులు పడే శ్రమ చూసి అతను ఆ పని చెయ్యటానికి ఒక యంత్రం కనుగొన్నాడు. ఒక హార్స్‌పవర్ శక్తిగల మోటార్‌తో పని చేసే ఈ యంత్రం గంటకి 300 కిలోల కాయలను 98% ఖచ్చితత్వంతో పగలగొట్ట గలదు. రైతులు రాలిన పొన్నకాయలు చేతితోనే ఏరి, వాటిని పగలగొట్టడానికి ఈ యంత్ర సహాయ పడుతుంది. సమయం ఆదా చేసి, అధిక ఆదాయం వచ్చేలా చేస్తోంది. కాయలపై



పొట్టుని, వంట చెరుకుగా వాడుకోవచ్చు. ఈవిధంగా రైతుల ఆదాయం 5–6 రెట్లు పెరిగిందని చెపుతున్నారు రాజేష్. తను యూట్యూబ్‌లో చూసి వివిధ రకాల యంత్రాలని తయారు చెయ్యటం, రిపేరు చెయ్యటం నేర్చుకున్నాననీ, ఇతరులు కూడా ఇదేవిధంగా చేసి, అదనపు ఆదాయం పొందవచ్చని సలహా యిస్తున్నాడు.

తను దాదాపు 3 నెలలు ఈ యంత్రానికి ఎన్నో మార్పులు చేర్పులు చేశాననీ, చాలా శ్రమ పడాల్సి వచ్చిందనీ, కానీ తన శ్రమకి ఫలితంగా యిప్పుడు రోజుకి రూ. 2 నుంచి 3 వేల రూపాయలు సంపాదించ గలుగుతున్నాననీ (తన యంత్రాల విక్రయంతో పాటు ఇతర యంత్రాల రిపేర్లతో కలిపి) మొదట్లో తాను తయారు చేసిన యంత్రం కేవలం 10–15 కిలోలు మాత్రమే పగలగొట్ట గలిగిందనీ, కానీ దీనిని క్రమేణా మార్పులు చేయటం వల్ల యిప్పుడు 300 కిలోల కాయలు పగలగొట్ట గలిగేలా చేశానని చెపుతూ, ఇది ముందు చేసిన యంత్రంకన్నా చాలా దృఢంగా ఉందనీ దీనికి కొద్దిపాటి మార్పులు చేస్తే పోక చెక్క (వక్క), వేరుశనగ కాయల నుండి గింజలను వేరు చేయవచ్చుననీ, తాను ఆవిధంగా చేసి వాడుతున్నానని చెప్పాడతను.

తన చిన్న ఆలోచనతో పొన్నకాయల మరియు పోక చెక్క కాయలను ఒలిచే యంత్రం కనుగొని ఎంతో మంది శ్రమను తగ్గించి, అధిక ఆదాయం వచ్చేలా చేసిన రాజేష్ సాహు కి ఎన్ఐఎఫ్ వారు ఢిల్లీలో నిర్వహించిన తమ 11వ ద్వైవార్షిక ఇన్నోవేషన్ మరియు సాంప్రదాయ జ్ఞాన పోటీలలో 2023వ సం. రాష్ట్ర స్థాయి పురస్కారాన్ని ఇచ్చి సత్కరించారు.

## పట్టు పురుగులు పెంచే వలను మడిచిపెట్టే యంత్రం :

రాష్ట్రస్థాయి పురస్కారం

**సునీల్ షిండే** (47),

జాల్నా, మహారాష్ట్ర.



పట్టు పురుగులని ప్లాస్టిక్ వలలో పెంచే రైతలకి పంట తీసేసిన తరువాత ఆ వలను జాగ్రత్తగా తీసి మడత పెట్టటం అన్నది చాలా శ్రమతో కూడుకున్న పని. ఎంతోమంది ప్రత్యేకమైన నైపుణ్యం కల పనివాళ్ళు కావలసి వస్తారు. వల ఏమాత్రం చిరిగిపోయినా తిరిగి వాడటానికి పనికి రాదు. కొత్తది చాలా ఖర్చు పెట్టి కొనవలసి వస్తుంది.

సునీల్ షిండే తయారు చేసిన ఈ పరికరం దీర్ఘ చతురస్రాకారం లో వున్న 3 పైపుల సహాయంతో చెయ్యబడింది. వరుసగా నిలుచునేలా ఉన్న ఈ చట్రంలోనికి వలని పేర్చిపెట్టి ఒక లీవర్ నొక్కితే అది మతడ పడిపోతుంది. ఆ విధంగా దగ్గరగా మడత పెట్టబడిన వలని బిగుతుగా తాడుతో కట్టెయ్యవచ్చు. తన పరికరం ఏవిధంగా పని చేస్తుందో చూపిస్తూ, గట్టిగా తాడుతో కట్టేస్తే కొత్త దానిలా అప్పుడే కొనుక్కొని వచ్చిన దానిలా ఉంటుందని అంటాడు. ఈ పరికరం సహాయంతో ఇద్దరు పనివాళ్ళతో 300 వలలని ఒక గంటలో మడత పెట్టుకోవచ్చు. దీనికి ముందు నలుగురు మనుషులు రోజుకి 200 వలలని మడత పెట్టటానికి కావలసి వచ్చేది, అదీ వారు వల చిరిగి పోకుండా చేస్తారన్న నమ్మకం ఏమీ లేదు అన్నాడు. ముందు తను ఆరు పైపులని వాడాననీ దీనికి లివరు నొక్కితే మడత ఒత్తుకు పోయే పద్ధతి

లేదని, దీనిని 5–6 సార్లు అభివృద్ధి పరచి ఇప్పుడున్న పరికరాన్ని రూపొందించానని చెప్పాడు. ప్రస్తుతం దీని ధర రూ. 3,500/– అనీ కేంద్ర ప్రభుత్వ పట్టు సంస్థ వారిని కలిసి దీనికి ప్రభుత్వ సబ్సిడీ వచ్చేలా చేసే ప్రయత్నం చేస్తున్నాననీ చెప్పాడు.

పట్టు పరిశ్రమలో పనిచేసే వారికి ఎంతో ఉపయోగ కరంగా ఉండే ఈ యంత్రాన్ని రూపొందించిన సునీల్ షిండే కి ఎన్ఐఎఫ్ వారు ఢిల్లీలో నిర్వహించిన తమ 11వ ద్వైవార్షిక ఇన్నోవేషన్ మరియు సాంప్రదాయ జ్ఞాన పోటీలలో 2023వ సం. రాష్ట్ర స్థాయి పురస్కారాన్ని ఇచ్చి సత్కరించారు.

**నీటియెద్దడిని తట్టుకొని, ఆహారంగా, గ్రాసంగా పనికి వచ్చేలా అభివృద్ధి చెయ్యబడిన 'ఎఎ' జొన్న రకం:**

రాష్ట్రస్థాయి పురస్కారం

**హిమ్మత్ భాయ్ వి. లక్కడ్** (57),

భావనగర్, గుజరాత్.

గుజరాత్ లోని భావనగర్‌కు చెందిన 57 సంవత్సరాల రైతు





పదేళ్ళు కష్టపడి ఎంపిక పద్ధతిలో తన పొలంలోనే అధిక దిగుబడి, మెరిసే పసుపు పచ్చ రంగు, ఆరోగ్యవంతమైన ఆకుపచ్చని ఆకులు, పెద్ద గింజలు లాంటి లక్షణాలని దృష్టిలో పెట్టుకొని ఈ 'ఎ.ఎ.' రకం జొన్నను రూపొందించాడు. ఇది హెక్టారుకి 25–30 క్వింటాళ్ళ దిగుబడి వస్తుంది. పెద్దగా, ఆరోగ్యంగా ఉండే గింజలు, నీటియెద్దడిని తట్టుకునేలా ఉండి, క్రిమి కీటకాలని, చీడపీడలని ఎదుర్కొనే శక్తి కలిగి, ఎక్కువ దిగుబడినిస్తుంది. ఒక హెక్టారుకు 200 నుంచి 250 క్వింటాళ్ళ పచ్చి గ్రాసాన్ని, 110–120 క్వింటాళ్ళ ఎండు గ్రాసాన్ని యిస్తుంది.

గింజలు తియ్యగా ఉండి, 10 నుండి 12% ప్రొటీన్లు కలిగి మనుషులు, పశువులకి కూడా ఆహారంగా పనికి వచ్చేలా ఉందంటాడు. కేవలం 110 రోజుల్లో కోతకు వచ్చి, సంవత్సరం పొడవునా పండించు కో వచ్చు అంటాడు. ప్రస్తుతం విత్తనాలని కిలో రూ. 200/–లకి అమ్ముతున్నాననీ, తన పంట ప్రత్యేకమైనదనీ, తను కొత్త ఇన్నోవేటర్‌ననీ, ఎన్ఐఎఫ్ వారి సలహాపై రైతులకి అందుబాటులోకి తెస్తానని చెప్పాడు.

మంచిరకం జొన్నని రూపొందించిన హిమ్మత్ భాయ్ వి. లక్కడ్ కి ఎన్ఐఎఫ్ వారు ఢిల్లీలో నిర్వహించిన తమ 11వ ద్వైవార్షిక ఇన్నోవేషన్ మరియు సాంప్రదాయ జ్ఞాన పోటీలలో 2023వ సం. రాష్ట్ర స్థాయి పురస్కారాన్ని ఇచ్చి సత్కరించారు.

## పల్లెసృజన కార్యాలయంలో ఇన్నోవేషన్ల విస్తృత కేంద్రం



దేశవ్యాప్తంగా పునాదిస్థాయి ఇన్నోవేటర్లు (గ్రామీణ శాస్త్రవేత్తలు) తయారు చేసిన ఇన్నోవేషన్ల ప్రదర్శన 'పల్లెసృజన' కార్యాలయంలో ఏర్పాటు చేయడమైనది. ఈ ప్రదర్శనను పాఠశాల, ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు, రైతులు సందర్శిస్తున్నారు. రైతులు ఈప్రదర్శనను చూస్తే వారికి అవసరమైన పనిముట్లను గుర్తించి వాటిని లాభకరంగా వినియోగించుకునే అవకాశం లభించటంతో పాటు, దేశీయ జ్ఞానానికి చేయూతను అందించిన వారవుతారు. మీ సమస్యలను పల్లెసృజనతో చర్చించవచ్చు.

హైదరాబాద్ వచ్చినపుడు 'పల్లెసృజన' కార్యాలయాన్ని తప్పక దర్శించండి. ముందుగా మా కార్యాలయానికి సందేశాన్నిస్తే మీ సందర్శనను అర్థవంతంగా చేస్తాం.

<u>'పల్లెసృజన' కార్యాలయం చిరునామా :</u>

77, రోడ్ నెం. 3, వాయుపురి, సైనిక్‌పురి పోస్టు, సికింద్రాబాద్ – 500 094.

ఫోన్ : 040–49253096, సెల్ : 96528 01700.

# ఆయుర్వేద జ్ఞాన మథనం


ఉమా మహేశ్వర రావు

## ఆరోగ్యాన్ని పెంపొందించే ఆహార పదార్థాలు - పద్ధతులు

మనం ఆరోగ్యంగా ఉండాలంటే ప్రధానంగా పాటించవలసింది ఆహార నియమాలు, పద్ధతులు, పదార్థాలు గురించి తెలుసుకుని పాటించడం ఉత్తమం. మనం తినే ఆహారాల్లో రుచికరమైన ఆహారం కన్నా, శరీరానికి శక్తినిచ్చే ఆహార పదార్థాలు తీసుకోవటం మంచిది. ఆహార పదార్థాల్లో శరీరానికి నష్టం కలుగజేసేవి కొన్ని, ఉపయోగ పడేవి కొన్ని, అటూ ఇటూ ఉపయోగ పడకుండే ఉండేవి కూడా కొన్ని ఉన్నాయి. మన శరీరానికి బాగా ఉపయోగ పడేవి బూడిద గుమ్మడి, బీట్‌రూట్, క్యారెట్, దోస, ఆకు కూరలు, మొలకెత్తిన వేరుశనగ విత్తనాలు, పిస్తా, బాదం పప్పు, రకరకాల పళ్లు, కొబ్బరి, గోధుమ, ఉప్పుడు బియ్యం లాంటి వాటిని ఏ రూపంలో తీసుకున్నా సరే ఇవన్నీ అమృత భోజనం అన్నమాట. ఇవి శరీరానికి ఎటువంటి హాని చెయ్యవు.

గోధుమలను బాగా మొలకెత్తించి, కాస్త గడ్డిగా మారిన తర్వాత ఆ గడ్డితో కూర చేసుకుని తిన్నట్లయితే శరీరంలో కొత్త రక్తం బాగా తయారవుతుంది.

ప్రాణ నష్టానికి దారి తీసేవి కూడా కొన్ని ఉన్నాయి. అవి ఏమిటంటే..... ఉల్లి, వెల్లుల్లి, ఇంగువ, పచ్చి మిర్చి, వంగ, కాఫీ, టీ, ఆల్కాహాలు, సిగరెట్... వీటికి వీలైనంతా దూరంగా ఉండటం మంచిది. లేదా వీటి వాడకంలో నియంత్రణ చాలా ఉత్తమం. బంగాళా దుంపను కూడా ఎక్కువగా వాడకూడదు. వీటిలో పొటాషియం ఎక్కువగా ఉంటుంది కాబట్టి శరీరంలో వాతం శాతం పెరిగిపోయి, శరీరంలో తిమ్మిరులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి వీలైనంత తక్కువగా వాడటం మంచిది.

తర్వాత మన ఆహార పదార్థాల్లో కొని విరుద్ధ పదార్థాలు కూడా ఉన్నాయి. అవి ఏమిటో తెలీక ఏదైనా శరీరంలో తేడా వచ్చినపుడు ఇది ఎందుకు వచ్చింది అని దాని నివారణకు ఎన్నెన్నో మాత్రలు, ఇతర పరిష్కారాలు చేసుకుంటూ ఉంటారు. మన శరీరానికి ఏ పదార్థం తీసుకున్నా ప్రధానంగా రసం, రక్తం, మాంసం, కొవ్వు, ఎముక, మజ్జ (ఎముక లోపల ఉండే మూలుగ), వీర్యం అని 7 ధాతువులుగా రూపాంతరం చెందుతుంది. కాబట్టి తీసుకునే ఆహారంలో రెండు విరుద్ధ భావాలు కలిగిన వాటిని తీసుకోవటం వల్ల అవి విషతుల్యంగా మారి అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉంటుంది. ఉదాహరణకు చేపలు తిన్నవెంటనే పాలు త్రాగ కూడదు. ఎందుకంటే చేపలు వేడి చేసే స్వభావం, పాలు చలువ చేసే స్వభావం. రెండూ విరుద్ధమైన భావాలు కలిగి ఉంటాయి కాబట్టి రెండింటినీ ఒకేసారి తీసుకోకూడదు. ఇలా చేప మాంసం తిని పాలు త్రాగే వారికి ఎక్కువగా చర్మవ్యాధులు వచ్చే అవకాశం ఉంటుంది.



మాంసం తిన్న వెంటనే తేనె, నువ్వులు, పాలు తీసుకోకూడదు. మీరు ఉదయం మాంసం తీసుకుంటే సాయంత్రం దాకా వీటిని తీసుకోకూడదు. అలాగే ముల్లంగిని మొలకెత్తిన ధాన్యాలతో కలిపి వాడకూడదు. చాలా మంది ముల్లంగిని ముక్కలు చేసుకుని మొలకెత్తిన ధాన్యాలతో కలిపి తీసుకుంటూ ఉంటారు. అలా చేయకూడదు. వెల్లుల్లి, మునగ, తులసి తిన్న వెంటనే పాలు త్రాగకూడదు. అంటే వెల్లుల్లి తిన్న వెంటనే తులసి తినకూడదు, అది తిన్న వెంటనే పాలు త్రాగకూడదు. కొందరు ఉదయమే వెల్లుల్లి ముక్క తినే అలవాటు ఉంటుంది. వెంటనే పాలు త్రాగుతూ ఉంటారు. అలా తీసుకో కూడదు. అలా చేస్తే చర్మం ఎక్కడికక్కడ పగిలి పోవటం, కుష్ఠు వ్యాధి కూడా వచ్చే ప్రమాదం ఉంటుంది. ఇంకొందరు నిమ్మ, నెయ్యి, తేనె కలిపి తింటూ ఉంటారు. అలా తినకూడదు. పుల్లటి పదార్థాలు ఏవి తీసుకున్నా, వెంటనే పాలు త్రాగకూడదు. అలాగే పెసలు, మినుములు, కొర్రలు, అరికెలు ఈ పదార్థాలతో పాటు పాలు కలిపి తీసుకోకూడదు. ఇలా చేసినట్లయితే శరీరంలో వాతం పెరిగిపోయే ప్రమాదం ఉంటుంది.

కొందరు బచ్చల కూరలో నువ్వులు కలిపి వండుకుని తింటూ ఉంటారు. ఈ రెండూ విరుద్ధమైన పదార్థాలు కాబట్టి వీటిని కలిపి వంట చేయకూడదు. కొందరు వేడి నీటిలో తేనె వేసుకుని తాగుతూ ఉంటారు. అలా తాగకూడదు. గోరువెచ్చని నీరు లేదా చల్లటి నీటిలో కలిపి త్రాగవచ్చు. ఇలా విరుద్ధమైన పదార్థాలు తీసుకోవటం వల్ల శరీరంలోని వ్యవస్థలు పరస్పర విరుద్ధంగా ప్రవర్తించి, కొత్త రోగాలకు కారణమయ్యే అవకాశాలు ఉంటాయి.

కాబట్టి మనం తీసుకునే ఆహార పదార్థాలు, ఎలా తీసుకోవాలి అన్న విషయాలను క్షుణ్ణంగా తెలుసుకుని, సరైన ఆహారం, సరైన పద్ధతిలో తీసుకోవటం వల్ల ఎన్నో రోగాల నుండి విముక్తి పొందవచ్చు.



**గమనిక:** ఈశీర్షికలో ప్రచురించిన వైద్యాలన్నీ ఆయా వ్యక్తుల అభిప్రాయాలు మాత్రమే. వీటిని వాడేముందు విజ్ఞులైన వైద్యులతో సంప్రదించి వాడితే శ్రేయస్కరం.

'వైద్య' ఉమా మహేశ్వర రావు ఫోన్ నెం.: 9440286854

# మూడు ప్రధాన రోగాలకు గ్రామీణ చికిత్స



'వైద్య' కొమెర అంకారావు

### విరిగిన ఎముకలు కట్టుకోవడానికి చికిత్స:

పూర్వం ఇప్పటిలాగా వైద్య సదుపాయాలు, డాక్టర్లు లేని కాలంలో గ్రామీణ వైద్యంలో విరిగిన ఎముకలు కట్టుకోవటానికి చాలా రకాల వైద్యాలు ఉండేవి. వాటిని ఉపయోగించటం వల్ల ఆ వైద్యాలకు నేటికీ కొన్నిచోట్ల ప్రాచుర్యం ఉంది దీన్ని జానపద వైద్యం అని కూడా అంటారు.

1. నల్లేరు మొక్క కాడను తీసుకుని దానిపైన వున్న చర్మాన్ని తీసి వేసి, ఆ కాడను రోట్లో వేసి మెత్తగా దంచినట్లయితే అది జిగట పదార్థం లాగా అవుతుంది. ఆ ముద్దను తీసుకుని జొన్న పిండి లేదా చపాతి పిండి లో కలిపి రొట్టెలు చేసుకుని తిన్నట్లయితే విరిగిన ఎముకలు త్వరగా అతుక్కుంటాయి, నొప్పి బాధ కూడా ఉండదు. అయితే ఈ నల్లేరు మొక్క చేతితో ముట్టుకున్నట్లయితే బాగా దురదగా అవుతుంది కాబట్టి చేతికి బట్ట లేదా గ్లౌజు వేసుకుని తీసుకోవాలి.

2. కలబంద ఆకును తీసుకుని పాత్రలో పట్టేంత ముక్కలుగా చేసుకుని పాత్రలో నీరు నింపి వాటిని బాగా ఉడకబెట్టాలి. ఆ తర్వాత ఆ ముక్కలను తీసి, వాటిపైన వున్న చర్మాన్ని తీసివేసి, లోపల వున్న గుజ్జును ఎముక విరిగిన చోట ముద్దగా పెట్టి, దానిపైన ఒక తమలపాకు పెట్టి దానిపైన పలుచటి బట్టతో కట్టు కట్టాలి. ఈవైద్యం దెబ్బలు, వాపులకు కూడా పని చేస్తుంది.

3. ముద్ద కర్పూరం కొద్దిగా తీసుకుని, ఒక బాణెలో కొద్దిగా నెయ్యి వేసి, అందులో కర్పూరం ముద్దను వేసి పొయ్యిపైన పెట్టి బాగా కాచాలి. ఆ ద్రావణాన్ని ఎముకలు విరిగిన చోట పూసి, దానిపైన ఒక తమలపాకు పెట్టి, పలుచటి బట్టతో కట్టు కట్టాలి. ఈ వైద్యం కూడా గాయాలను నయం చేయటానికి బాగా ఉపయోగ పడుతుంది.

4. ఉమ్మెత్త కాయను తీసుకుని, దాన్ని వలిచి, గింజలను సేకరించి వాటిని రోట్లో వేసి మెత్తగా నూరాలి. ఆ ముద్దను తీసుకుని ఆవు నెయ్యిలో వేసి బాగా కాచాలి. కొద్దిగా చల్లారిన తర్వాత దాన్ని ఒక బట్టలో వేసి వడబొయ్యాలి. ఆ తర్వాత ఉమ్మెత్త విత్తనాల గుజ్జును పారవెయ్యాలి. ఇలా చెయ్యటం వల్ల ఉమ్మెత్త గింజలలోని సారం అంతా ఆవునెయ్యిలోకి వచ్చి చేరి వుంటుంది. ఆ తర్వాత ఆ నెయ్యిని ఎముక విరిగినచోట పూసి కట్టు కట్టాలి. ఇది కూడా వాపులకు, దెబ్బలకు, విరిగిన ఎముకలు త్వరగా నివారించటానికి బాగా పని చేస్తుంది.

పైన చెప్పిన 4 పద్ధతులలో మీకు ఏది అనుకూలమైతే ఆ పద్ధతిని ఉపయోగించాలి. ఒక్కో ప్రాంతంలో ఒక్కో రకమైన ఔషధ మొక్కలు లభిస్తాయి కాబట్టి 4 రకాల వైద్యాలు చెప్పటం జరిగింది.

### నాలుక రుచి తెలియకుండా ఉన్నప్పుడు పాటించాల్సిన వైద్యం:

కొంత మందికి జ్వరం వచ్చినపుడు నాలుక రుచి తెలియదు. మరికొందరికి శరీరంలో ఏదో రుగ్మత వల్ల నాలుక రుచి తెలియకుండా ఉంటుంది. కొంతమందికి నాలుక పూత వ్యాయటం వల్ల కూడా రుచి తెలియకుండా పోతుంటుంది. ఈ సమస్య పరిష్కారానికి కొద్దిగా అల్లం తీసుకుని అర చెంచాడు రసం తీసి, అందులో జీలకర్ర, నిమ్మ రసం, పటిక బెల్లం కలిపి బాగా మెత్తగా నూరి, వేడి నీటిలో ఈ మిశ్ర మాన్ని కలిపి నోట్లో వేసుకుని బాగా పుక్కిలించి త్రాగితే మంచి గుణం కనపడుతుంది. ఆ తర్వాత 3–4 తులసి ఆకులను తీసుకుని అప్పుడప్పుడూ నములుతూ ఉండాలి.



ఉమ్మెత్త కాయలు, పువ్వులు

### కంఠ రోగాలకు చికిత్స:

కొంత మందికి అప్పుడప్పుడూ గొంతు పట్టేసినట్లు ఉండటం, గొంతు లోపల కొద్దిగా నొప్పిగా ఉండటం, గొంతు తడారిపోయినట్లు ఉండటం జరుగుతూ వుంటుంది. ఇలా ఉన్నప్పుడు ఏదైనా తినాలన్నా, త్రాగాలన్నా గొంతు నొప్పిగా ఉండి, వాటిని మ్రింగటానికి చాలా ఇబ్బంది పడాల్సి వస్తుంది. దీని నివారణకు పటిక బెల్లం కొద్దిగా తీసుకుని మెత్తటి పొడిగా చేసుకుని (మిక్సీలో వేసి పొడి చెయ్యకూడదు), అందులో కొద్దిగా పసుపు వేసి, ఆ మిశ్రమాన్ని గోరువెచ్చటి నీటిలో వేసుకుని మెల్లిగా త్రాగుతూ ఉన్నట్లయితే కంఠ రోగాలు త్వరగా నయమై పోతాయి.

ఈ కంఠ రోగానికి మరో వైద్యం గోరువెచ్చటి నీటిలో కొద్దిగా ఉప్పు, నిమ్మరసం పిండుకుని, ఆ నీటిని నోట్లో వేసుకుని తల పైకెత్తి బాగా గొంతు దాకా నీరు వెళ్ళిన తర్వాత కొద్దిసేపు పుక్కిలించి ఆ నీటిని త్రాగుతూ ఉన్నట్లయితే గొంతులోని రోగ లక్షణాలన్నీ పోయి, కంఠ రోగం నయమౌతుంది. ఆ నీటిని బాగా పుక్కిలించి బయటకు ఊసినా, మ్రింగినా ఏ దోషమూ ఉండదు.

కంఠ రోగానికి మరో వైద్యం 'గారకాయ' తీసుకుని దాన్ని సన్నటి మంటలో దోరగా వేయించి, పైపొట్టు తీసివేసి, లోపల వున్న ముద్దను తీసి, అందులో తేనె, కొద్దిగా నీటి చుక్క వేసి బాగా రంగరించి, నాలుకపై వేసుకుని చప్పరించుకుంటూ మింగినట్లయితే కూడా కంఠ రోగం త్వరగా నయమౌతుంది. ●



గారకాయ చెట్టు

**గమనిక:** ఈశీర్షికలో ప్రచురించిన వైద్యాలన్నీ ఆయా వ్యక్తుల అభిప్రాయాలు మాత్రమే. వీటిని వాడేముందు విజ్ఞులైన వైద్యులతో సంప్రదించి వాడితే శ్రేయస్కరం.

'వైద్య' కొమెర అంకారావు (జాజి), ఫోన్ : 9908411700

వీర రాఘవ రెడ్డి గారికి,

మీరు 'పల్లెసృజన' పత్రిక ద్వారా వెలుగులోకి తెచ్చిన కొమెర అంకారావు (జాజి) గారిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అటవీ మరియు పర్యావరణ శాఖ సలహాదారుడిగా నియమించడం ఎంతో ఆనందించ దగ్గ విషయం. పల్లెసృజనలో మీ చేతి వ్రాతకు చిక్కితే చాలు చెక్క సైతం శిల్పమవ్వనంతే! మీ కలం కళ్లే తెలియని ఓ ఖచ్చితమైన కొలమాన ఖడ్గమంతే! పల్లెలో వున్న దరిపల్లి రామయ్య 'పద్మశ్రీ' పొందాడు! కానల్లో తిరుగాడే కొమెర అంకారావు ఆంధ్రకు సలహాదారుడు అయ్యాడు! కపటం తెలియని మీ కలం ఎల్లలు దాటి ఎదగాలి! స్వర్థం తెలియని 'పల్లెసృజన' సముచిత స్థానం పొందాలి! జై జవాన్! జై కిసాన్! **– రమేష్**, హైదరాబాద్.

రమేష్ గారు,

మీ అభిమానానికి ధన్యవాదములు. మీలాంటి వారి ప్రోత్సాహమే 'పల్లెసృజన' 20 సంవత్సరాల ప్రయాణం సజావుగా సాగి, ఎంతోమంది మట్టిలోని మాణిక్యాలను విశ్వానికి పరిచయం చెయ్య గలిగింది. సామాన్యుడు అయిన ఇన్నోవేటర్ తలెత్తుకుని తిరిగేలా చేయగలిగింది.

**– వీర రాఘవ రెడ్డి**, పల్లెసృజన కుటుంబం.

# పక్షులను కాపాడటం మనందరి బాధ్యత

100 గ్రాముల మాంసం కోసం ఒక అందమైన పక్షి ప్రాణం తీస్తే జరిగే నష్టం. తొలకరి జల్లుల సమయంలో తడిచిన చెట్టుకి పట్టిన చెదలను పొడుచుకు తిని చెట్టు చనిపోకుండా కాపాడుతుంది. ఒక ఋతువులో సుమారుగా 500 చెట్లను కాపాడుతుంది. వర్షానికి పచ్చబడిన పచ్చికలోని పురుగులను పొడుచుకు తిని, పచ్చిక బైళ్ళు పెరిగేలా చేస్తుంది. ఆకు పురుగులు, పూత పురుగులు లేకుండా చేస్తుంది. కుంటలపైన వున్న పురుగులను తిని, అక్కడ వేసే మలం ద్వారా భూమికి బలాన్ని ఇస్తుంది. పాము కదలికల్ని పసిగడుతూ మిగిలిన ప్రాణులు, జంతువులను కాపాడుతుంది. పంటపైన వున్న చీడ పీడలను తిని పంటకు మేలు చేస్తుంది. అడవిలో వాతావరణం మార్పులను పసిగట్టి మిగతా ప్రాణులను ప్రమాదం బారిన పడకుండా మొక్కలు మొలవడానికి కారణం అవుతుంది. చిన్న పండ్లు, గింజలను నోట కరచుకొని, వదిలేస్తూ, మరొక చిన్న ప్రాణుల ఆకలి తీరుటకు కారణమవుతుంది. ప్రాణి ఏదైనా ప్రాణం ఖరీదు ఒక్కటే. ఒక పక్షి ప్రాణం ఒక తరానికి వెలుగుతో సమానం.

గమనిక : గాయాలతో అడవిలో పడివున్న పక్షికి వైద్యం చేయించి కోలుకున్నాక మళ్ళీ అడవిలోకి తీసుకెళ్ళి ఎత్తయిన కొండపై వదిలేశాను. తన కోసం తన కుటుంబం, తన మిత్రులు ఎదురు చూస్తుంటాయి.

– మీ ఫారెస్ట్&పర్యావరణ వేత్త **కొమెర అంకారావు, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ సలహాదారుడు** (వనాల వృద్ధి, అడవుల పెంపకం)





# సమస్యలకు ఆహ్వానం

గ్రామాల్లో మీరెవరైనా వ్యక్తిగతంగా లేదా నలుగురికీ సంబంధించిన ఏదైనా సమస్యకు పరిష్కారం వుంటే బావుంటుంది అనుకుంటున్నారా? ఐతే అటువంటి సమస్యలను క్రింద ఇచ్చిన వాట్స్ యాప్ నంబర్లకి పంపగలరు. ఎన్ని సమస్యలైనా పంపవచ్చు. పరిష్కారాలను మా ఇన్నోవేటర్ల సహాయ సహకారాలతో వెతికే ప్రయత్నాలను, వాటి ప్రగతిని మీకు 'పల్లెసృజన' పత్రిక ద్వారా తెలియజేస్తూ వుంటాము.

చుట్టూ ఉన్న సమాజంలోని కష్టాలను గమనించండి. ఆ కష్టాలను సంపూర్తిగా అవగాహన చేసుకొని వాటి నివారణకై సమాజంలో చర్చలు జరపండి. సరియైన పరిష్కారాన్ని ఇన్నోవేట్ చెయ్యండి. అది ప్రజలకు అందు బాటులో ఉండేట్లుగా, అవసరానికి తగ్గట్లుగా, వైవిధ్యానికి వాతావరణానికి తోడు చేసేట్లుగా ఉండాలి. ఇలాంటి ఇన్నోవేషన్లు ప్రజలకు చేరిస్తే ఈ దేశం నిజమైన ఆత్మ నిర్భరత ను సాధిస్తుంది. **- ఎడిటర్**

honeybee.org

Palle Srujana
పల్లెసృజన
pallesrujana.org

nifindia.org






ఆవిష్కరణ
# మూలికా పురుగు మందులు
● తులసి ● పర్‌ఫెక్ట్ ● స్టాప్

ఆవిష్కర్త
## వెంకట కృష్ణుడు
నంద్యాల జిల్లా, ఆంధ్రప్రదేశ్



**సమస్య:**
వాతావరణ మార్పుల దృష్ట్యా రైతులు తమ పంటలకు అధికంగా రసాయన ఎరువులు, పురుగు మందులు ఉపయోగించడం వలన పర్యావరణ కాలుష్యం, మానవులు, పశువులు రోగాల బారిన పడుతున్నారు. ఈ సమస్యకు పర్యావరణ హితమైన, సేంద్రియ పరిష్కారాలు తప్పక అవసరం.

**ఆవిష్కరణ:**
ఈ సమస్య పరిష్కారానికి వెంకట కృష్ణుడు పర్యావరణానికి,మానవ మనుగడకు, పశు పక్ష్యాదులకు ఎటువంటి హాని జరుగని విధంగా ప్రకృతిలో లభించే మూలికలతోనే అద్భుతమైన పురుగు మందులు, మొక్కల ఎదుగుదల ద్రావణాలను తయారు చేశారు. వాటిలో ప్రధానమైనవి

**తులసి:**
అన్ని రకాల పంటల పెరుగుదల, లేత ఆకులు రావటం, సరైన సమయంలో అధిక పూత వచ్చేలా చేయటంతో పాటు, మిరప పంటలో 'బూడిద తెగులు'ను నివారిస్తుంది.

**పర్‌ఫెక్ట్:**
ప్రత్తి, మిరప మరియు కూరగాయల పంటలలో తెల్లదోమ, పచ్చ దోమ, నల్లి, రసం పీల్చే పురుగులు, కాయ కుళ్ళు, ఆకు కుళ్ళు, తేనె బంక లాంటి ఎన్నో రకాల కీటకాలను సమర్థవంతంగా ఎదుర్కొని, పూత, పిందె రాలకుండా చూస్తుంది.

**స్టాప్:**
అన్ని పంటలలో ఎటువంటి వైరస్‌ను అయినా సమర్థవంతంగా నిర్మూలిస్తుంది. ముఖ్యంగా మిరపలో 'జెమిని వైరస్', బత్తాయి లో ఆకు ముడతలతో పాటు అన్ని రకాల పంటలలో వైరస్‌లను నిర్మూలిస్తుంది.

**ప్రభావం:**
ఈ పురుగు మందులు పర్యావరణానికి ఎంతో అనుకూలమైనవి, ప్రకృతి సహజంగా లభించే మూలికలతో తయారు చేయబడినవి. శత్రు పురుగులను నాశనం చేసి, మిత్ర పురుగులను ఆకర్షిస్తాయి. ఇప్పటికే లక్షలాది మంది రైతులు వీటిని వినియోగించుకుని తమ దిగుబడులను గణనీయంగా పెంచుకున్నారు. ముఖ్యంగా మిరప, కూరగాయలు, మామిడి, బత్తాయి, వరి, కంది, బొప్పాయి రైతులు ఆర్థికంగా ఎంతో లాభపడ్డారు.

**Palle Srujana**
77, Vayupuri, Sainikpuri Post, Secunderabad - 500 094. Telangana
Phone : 81257 99904, 96528 01700
E-mail : president@pallesrujana.org ; Visit us : www.pallesrujana.org

honeybee.org

Palle Srujana
పల్లెసృజన
pallesrujana.org

nifindia.org



ఆవిష్కరణలు
1. ఎన్నో విధాలుగా ఉపయోగ పడే వ్యవసాయ పరికరం
2. సమాన దూరంలో అలుపు లేకుండా విత్తనం నాటే జడిగం

ఆవిష్కర్త
## గొర్రె అశోక్,
సూర్యాపేట జిల్లా, తెలంగాణ.
అంతర్జాతీయ పురస్కార గ్రహీత



**సమస్య :**
వ్యవసాయంలో కొన్ని చిన్న చిన్న పనుల కోసం విపరీతంగా శ్రమించాల్సి ఉంటుంది, సమయం కూడా ఎక్కువ పడుతుంది.

**ఆవిష్కరణ:**
ఇలాంటి చిన్న చిన్న పనులను చేసుకునేందుకు అనువుగా ఒక ప్రధాన పరికరాన్ని తయారు చేశారు అశోక్. దీన్ని రైతులు వివిధ వ్యవసాయ పనుల కోసం అవసరమైన మరో పరికరాన్ని దానికి తగిలించుకుని పని చెయ్యడం వల్ల సమయం, శ్రమ కలిసి వస్తాయి.
అదనపు పరికరాలు : పంట నూర్పిడి చేసేందుకు పరికరం, వరి కోసిన తర్వాత ఆ గడ్డిని కట్టలు కట్టేందుకు, ఇతర పశువుల గడ్డి లాంటివి కట్టలు కట్టేందుకు ఒక పరికరం.

**ప్రభావం:**
ఈ పరికరాన్ని ఉపయోగించుకోవటం వల్ల ఎంతో సమయం ఆదా అవుతుంది, శ్రమ కూడా చాలా వరకు తగ్గుతుంది. యధాలాపంగా ఖర్చు కూడా ఆదా అవుతుంది.

**సమస్య :**
సమాన దూరంలో విత్తనం నాటేందుకు జడిగం:
ప్రత్తి, మొక్కజొన్న లాంటి విత్తనాలను ఎద్దులు లేదా ట్రాక్టర్‌తో విత్తడానికి రాదు. ఎందుకంటే ఈ పంటలు అర అడుగు లేదా ఒక అడుగు దూరానికి ఒక విత్తనం చొప్పున నాటాల్సి ఉంటుంది. ఇలా విత్తనం నాటాలంటే ప్రతి విత్తనానికి మనిషి వంగి లేస్తూ ఉండాలి. విత్తనాన్ని భూమిలోపలికి గుచ్చి, దానిపైన మరో వేలితో మట్టిని కప్పి వేయాల్సి ఉంటుంది. ఇలా చేయటం వల్ల మనిషి త్వరగా నడుము నొప్పికి గురయి అలసి పోతాడు.

**పరికరం:**
ఈ సమస్యకు పరిష్కారం కొరకు తయారు చేయబడిందే 'జడిగం' (సీడ్ డ్రిల్) అనే ఈ చిన్న పరికరం. ఇందులో విత్తనం వేసి, ఆ పరికరాన్ని ముందుకు కదిలిస్తే చాలు. విత్తనంలో భూమిలో పడిపోవటం, దానిపైన మట్టి మూసుకు పోవటం జరిగిపోతాయి. పైగా తరువాతి విత్తనం ఎక్కడ నాటాలో దానికి అవసరమైన అచ్చు ఏర్పాటు చేస్తుంది. ఈ పరికరాన్ని ఆ అచ్చుపైన గుచ్చి విత్తనం వేసుకుంటూ వెళ్ళినట్లయితే, విత్తనాలన్నీ సమాన దూరంలో పడి మొలకెత్తుతాయి.

**ప్రభావం:**
హెచ్చు తగ్గులు లేకుండా సమాన దూరంలో విత్తుకోవటం వల్ల పంటకు సరియైన గాలి, వెలుతురు లభించటం వల్ల దిగుబడి అధికంగా వస్తుంది. ప్రతి విత్తనానికి వంగి విత్తాల్సిన అవసరం లేకుండానిలబడే విత్తుకోవటం వల్ల చాలా వరకు శ్రమ తగ్గుతుంది. పని కూడా త్వరగా అవుతుంది కాబట్టి సమయం ఆదా. అలాగే విత్తే ఖర్చు కూడా ఆదా అవుతుంది.

**Palle Srujana**
77, Vayupuri, Sainikpuri Post, Secunderabad - 500 094. Telangana
Phone : 81257 99904, 96528 01700
E-mail : president@pallesrujana.org ; Visit us : www.pallesrujana.org

PALLE SRUJANA Telugu Bi-monthly May - June 2025 RNI No. TELTEL/ 2012/74620

# పల్లెసృజన

## పాత సంచికలు కావాలా?

**ఒక్కో సంచిక రూ. 30 /-లు మాత్రమే**



